# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శుక్రవారం 5 జులై 2024 | పేజీలు : 11




రంగా రెడ్డి : చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం వ్యయ పరిశీలకులుగా నియమితులైన రాజీవ్ చాౖవా, సెంథిల్ కుమార్‌లను గురువారం నాడు జిల్లా కలెక్టర్ శశాంక ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి సురేష్ మోహన్, ఎన్నికల అకౌంటింగ్ బృందం సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 04) : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. కొమురయ్య జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలనే ప్రభుత్వం ఆదేశాలను అనుసరిస్తూ... మిగతా 2లో

# ఎక్స్‌ఆర్మీ పేరుతో భూ దందాలు

## అసైన్డ్ భూములు అమ్మినా–కొన్నా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం : తహసీల్దార్ రమాదేవి



పూడూరు మేజర్ న్యూస్ (జులై 04): అసైన్డ్ భూములు అమ్మిన కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ రమాదేవి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామ సర్వే నంబర్ 99 లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అవుతుందని పలువురు గ్రామస్తులు తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు. మిగతా 2లో

# మంత్రాల చెరువును ఆకస్మికంగా తనిఖీ చేసిన మాజీ మంత్రి సబితా రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 04): మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మంత్రాల చెరువు ఆకస్మిఖంగా తనిఖీ చేసి ప్రజలకు తొందరగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... మంత్రాల చెరువు సుందరీకరించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అందులో భాగంగా నంది విగ్రహాన్ని ఏర్పాటు చేయడం కట్ట వెంబడి ఉన్న పిచ్చిముక్కలను తొలగించే పచ్చ గడ్డితో సుందరకరించాలని వాకింగ్ కు వచ్చే వాకర్స్ కూర్చోవడానికి అనువైన బెంచీలను ఏర్పాటు చేయడం, బతుకమ్మ ఘాటు మెట్లకి రంగులు వేయడం, కట్టపొడుపున ఉన్న వాకింగ్ ట్రాక్ వెంబడి మంచి ఆహ్లాదాన్ని పంచే చెట్లను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా చెరువులో మురుగునీరు చేరకుండా అవసరమని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి ,మీర్పేట్ కార్పొరేషన్ బి ఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష్ గౌడ్ ,నాయకులు సిద్దాల పద్మ అంజయ్య, బోయపల్లి శేఖర్ రెడ్డి, నియోజకవర్గ మహిళా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, నగరపాలక సంస్థ అధికారులు కమిషనర్ చంద్రశేఖర్ డి ఈ ఈ వెంకన్న శ్రీనివాసులు ఎఫ్ ఆర్ ఓ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా హాస్టల్‌లో ఎన్నో కష్టాలు



ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ బాలిక

కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూన్ 04): కస్తూరిబా గాంధీ హాస్టల్‌లో ఉండే చదివే కంటే చనిపోవడం మేలని విద్యార్థినిలు రోదిస్తూ పేర్కొంటున్నారు. బాలికల సమస్యలు పరిష్కరించడంలో కస్తూరిబా గాంధీ పాఠశాల వార్డెన్ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో సమస్య ఎంత తీవ్రంగా ఉందో అధికారులు పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతోని విద్యార్థులు ఆత్మహత్యానికి పాల్పడుతున్నారు. మండల కేంద్రంలోని కస్తూరిభ బాలికల వసతి గృహంలో విద్యార్థినులువసతి గృహంలో వసతులు సరిగ్గా లేవని తమను ఇంటికి తీసుకెళ్ళమని కుటుంబ సభ్యులకు చెబితే తీసుకెళ్ళలేదనిఇంటికి రావొద్దు అక్కడే ఉండాలని తండ్రి మండలించడంతోఆరవ తరగతికి చెందిన ఇద్దరు విద్యార్థినులునీళ్ళల్లో బ్లీచింగ్ పౌడర్ కలుపుకొని తాగిఆత్మ హత్యా యత్నానికి పాల్పడ్డారు. ఒక బాలిక తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో పరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. మెరుగైన వైద్యం కోసంవికారాబాద్ లోనిమిషన్ ఆస్పత్రిలో బాలికలకుచికిత్స అందజేస్తున్నా రు.ప్రస్తుతం బాలిక ఆరోగ్యపరిస్థితినిలకడగా ఉందని డాక్టర్లు తెలిపారు.

# బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనే ప్రధాన లక్ష్యం

- వెట్టి చాకిరి నిర్మూలనలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి
- జిల్లా సంక్షేమ అధికారి క్రిష్ణా రెడ్డి
- ఆపరేషన్ ముస్కాన్ 10వ సమన్వయ సమావేశం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 04): బాలకార్మిక వ్యవస్థ ను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి క్రిష్ణా రెడ్డి అన్నారు.గురువారం రోజు జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి పిల్లల భద్రత మరియు వారి భరోసా గూర్చి ఆపరేషన్ - ముస్కాన్ 10 వ,సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు హాజరు కాగా ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమాధికారి కృష్ణారెడ్డి హాజరై ఆయన మాట్లాడుతూ... పిల్లలు బాల కార్మికులు అనగా.. 0-18 సంవత్సరాల బాలబాలికల ఎక్కడ పని చేసినా కానీ, పెట్టి చాకిరి, ఆక్రమ రవాణా, బిక్షాటన చేస్తున్న పిల్లలను గుర్తించి వెంటనే 1098 కి కాల్ చేయవచ్చని అన్నారు.. ఈ నెంబరు 24 గంటలు పని చేస్తుంది, అత్యవసర ఉచిత సహాయ ట్రోల్ ఫ్రీ నెంబరు - 1098 ఆపదలో ఉంటే బాల - బాలికల రక్షణ మరియు సంరక్షణ కొరకు పని చేస్తుందని అన్నారు. ఆపరేషన్ ముస్కాన్ లో భాగంగా వీధి బాలలు, అనాథలు, నిరాశ్రులైన బాలలను దర్పణ్ పోర్టల్ లో వాళ్ళ సంబంధిత వివరాలను నమోదు చేసి, గుర్తించి వారి తల్లిదండ్రుల దగ్గరకు చేర్చిడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేల్ కమిటి ఛైర్ పర్సన్ రాజారెడ్డి, సభ్యులు అర్చన, నాగజయశ్రీ , రమ్మనోహర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: రఘునాథ స్వామి,ఏ హెచ్ టి యూ సుభాష్ చంద్రబోస్, జిసిడివో యాద హిమలయ, అసిస్టెంట్ కమిషనర్ లైబ్రరీ ఆఫీసర్ యాదయ్య, బాలరక్షక్ భవన్ కో- ఆర్డినేటర్ నాగమణి, సైబరాబాద్ ఏహెచ్ టియు జాన్సి బాబు, జిల్లా బాలల పరిరక్షన అధికారి డా. ఇంతియాజ్ రహీం, మరియు చైల్డ్ లైన్ కో- ఆర్టినేటర్ కీర్తిన,బచ్పన్ - బచావో ఆందోళన్ వెంకటేష్వర్లు,మాధవి ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యాసంస్థల బందు విజయవంతం

▶▶ నీట్ లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలి ▶▶ నీట్ పరీక్షను రద్దుచేసి మళ్లీ నిర్వహించాలి
▶▶ లీకేజ్ చేసినవారిపై తక్షణమే చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి ▶▶ బాయికాడి శంకర్ ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూలై 04) : నీట్ ప్రశ్నపత్రం లీకేజ్‌కి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి శంకర్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహారానికి వ్యతిరేకంగా గురువారం నాడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో శంకర్ మాట్లాడుతూ... విద్యాసంస్థల బంద్ విజయవంతమైందని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణలో విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలమయ్యారని, నెట్ నీట్ పరీక్షల్లో జరిగిన అవకాతవకలు, పేపర్ లీకేజ్‌కు కేంద్ర బిందువైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలని, అందుకు బాధ్యత వహించి కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, అరుణ్ కుమార్, పి డి ఎస్ యు చేవెళ్ల డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జైపాల్, శ్రీకాంత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు అసెంబ్లీ ఇంచార్జ్ మధు, అఖిల్ కరుణాకర్, పిడిఎస్‌యూ డివిజన్ ఉపాధ్యక్షుడు అశోక్, పి డి ఎస్ యు చేవెళ్ల మండల అధ్యక్షుడు అశోక్, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్షుడు సాయి గణేష్ , ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు మండల నాయకులు సిద్ధార్థ, శివప్రసాద్, బన్నీ, అజయ్, అక్రమ్, హేమంత్, సాయి, పవన్ కుమార్, సమీర్, చందు చారి, సందీప్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత

▶▶ రైతుబంధు, ఋణమాఫీపై రైతుల అభిప్రాయాల సేకరణ ▶▶ షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్ న్యూస్ (జూలై 04) : రైతుల అభిప్రాయాలకు అధిక ప్రాధాన్యత కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని షాద్‌నగర్ శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొందుర్గు మండల కేంద్రంలోని వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రైతుబంధు, ఋణమాఫీపై రైతుల అభిప్రాయాల అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి శాసన సభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరై మాట్లాడుతూ... రైతుల అభిప్రాయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో గౌరవిస్తుందని ఆయన అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ప్రభుత్వం రైతుల నిర్ణయాలకు ఎక్కువగా ప్రాదాన్యత ఇస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు ఋణమాఫీ పథకాల విషయాలలో ప్రత్యేకంగా రైతుల అభిప్రాయాలను పరిగణలోకి తీసకుంటుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో ఏకకాల ఋణమాఫీ చేసిన ఘనత తనకే దక్కిందని, ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం తెలంగాణ లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం ముఖ్యమంత్రి



రేవంత్‌రెడ్డి రైతుల రూ.2 లక్షలు ఋణమాఫీ చేస్తే రాష్ట్రంలోని రైతులకు మేలు జరుగుతుందని అన్నారు. రైతుల అభిప్రాయాలకు అనుకూలంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని, రైతుబంధుపై పరిమితులు విధిస్తే బాగుటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఋణమాఫీపై ఎటువంటి ఆలస్యం లేకుండా వెంటనే అమలు చేయాలని రైతులు కోరారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సోసైటి అసిస్టేంట్ అధికారి నాగలింగచారి, సరస్వతి పిఏసిఎసి చైర్మన్ దామోదర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి, రాజు,షాద్‌నగర్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ సయ్యద్ షాదిక్, అక్రమ్,జాంగీర్, మాజీ సర్పంచులు బాల్‌రాజ్, శివ, యాదయ్య, పెంటయ్య, జితేందర్‌రెడ్డి, పురుషోత్తమ్‌రెడ్డి, నరేందర్, రాములు, జబ్బార్ మల్లేష్‌గౌడ్, అంజిరెడ్డి,రైతులు తదితరులు పాల్గోన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : నార్సింగి మున్సిపాలిటీకి చెందిన వట్టినాగులపల్లి గ్రామస్థులు తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేసీఆర్‌ను కలిసిన వారిలో బీ.విష్ణువర్ధన్, ధార వెంకటేష్, బక్కనిసాయి, దాసరి కరుణాకర్,బెంజిమెన్, సుభాష్, పున్నయ్య, శ్రీను, శేఖర్, స్టీఫెన్, పాండు, నరేష్, ప్రేమ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారెంటీల పేరుతో మహిళలకు ఇచ్చిన హామీలు విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

★భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా నాయకురాళ్ల డిమాండ్

బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 04): గ్యారెంటీ ల పేరుతో మహిళలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మహిళా మోర్చా నాయకురాళ్లు డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు రమాదేవి ఆధ్వర్యంలో గత శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలలో ముఖ్యంగా మహిళలకు ఇచ్చిన గ్యారెంటీలను నెరవేర్చాలని బాలాపూర్ తాసిల్దార్ మాధవ రెడ్డి లేకపోవడంతో ఆర్ ఐ కీ గురువారం మహిళా మోర్చా నాయకురాళ్ళు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.... గత శాసనసభ ఎన్నికల్లో మహిళలకు నెలకు 500 రూపాయలు ఇస్తామని, కల్యాణ లక్ష్మి చెక్కులతో పాటుగా నవవధువులకు తులం బంగారం ఇస్తామని వృద్ధ మహిళలకు ఒంటరి మహిళలకు 4000 పింఛన్ ఇస్తామని చదువుకున్న విద్యార్థులకు స్కూటీలు ఇస్తామని, 200 యూనిట్లు ఇంటి విద్యుత్ బిల్లును పూర్తిగా మాఫీ చేస్తామని 500 రూపాయలకే వంటగ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పి ఇప్పుడు ప్రభుత్వ పథకాలకు అనేక కోర్రీ లు పెడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని ఏ నిబంధన



లేకుండా పథకాల అన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మహిళలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేసి మరిన్ని ఆందోళనకు పిలుపు ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి ఇందిరా రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు నివేదిత, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిలక్ష్మి, జిల్లా కార్యదర్శి లతా, జిల్లా నాయకురాలు శ్రీలత, అనిత, కార్పొరేషన్ నాయకురాలు కావ్య, పద్మజ, సంగీత, మీనాక్షి, నాగమణి, బడంగ్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలి

***మొదటిపేజీ తరువాయి...*** గురువారం నాడు దొడ్డి కొము రయ్య 78వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కలెక్టర్ శశాంక పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమురయ్య చిత్ర పటా నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ... తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చిన వారే దొడ్డి కొమురయ్య అని అన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకొచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని అన్నారు. తెలంగాణలో భూస్వామ్యపాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని పేర్కొన్నారు. దొడ్డి కొమరయ్య జనగామ జిల్లా దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారని తెలిపారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. వీరుల గాథలు ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలనే ఉద్దేశంతో వీరుల జయంతి, వర్ధంతిలను నిర్వహించుకోవడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించడం పట్ల కురుమ సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య కనబర్చిన తెగువ, పోరాట పటిమను ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, బిసి సంక్షేమ శాఖ అధికారి నీరజరెడ్డి, ఎ.ఓ నరసింహ రావు, బీసీ ఫ్రంట్ చైర్మన్ గోరిగే మల్లేష్ కురుమ కెవైసీఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎమ్మె మహేందర్ కురుమ, కెవైసీఎస్ జిల్లా అధ్యక్షులు బండారు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి కుండే కృష్ణ,రాజేందర్ కురుమ, పర్వతాలు, శేఖర్, సంబంధిత అధికారులు, సిబ్బంది, హాస్టల్ వార్డెన్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్‌ఆర్మీ పేరుతో భూ దందాలు

***మొదటిపేజీ తరువాయి...*** మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ వివేక్ గిరిధర్ గోపాల్ లతో కలిసి భూమిని పరిశీలించారు 99 సర్వే నంబర్లు ఉన్న అసైన్డ్ భూమిని నాయకులు భూ కబ్జాలు చేస్తూ పేదల నుండి భూములు లాక్కుంటున్నారని గ్రామస్తులు తాసిల్దార్ కు తెలిపారు. అనంతరం గ్రామ స్తులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లి సర్వే నంబర్ 99లో గల 109 ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అసైన్డ్ భూముల పై కొందరు ఆధిపత్యం చెలాయిస్తూ ఆర్మీ సర్టిఫికెట్ల పేరుతో భూ దందా చేస్తూ భూమిని కాజేస్తున్నారని కలెక్టర్కు విన్నవించినట్లు తెలిపారు. ఒక ఎన్కేపల్లి గ్రామంలోని 99 సర్వే నంబర్ లో సుమారుగా 15 మందికి పైగా ఎక్స్ ఆర్మీ సర్టిఫికెట్లతో భూ అక్రమాలు జరిగినట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ భూములు పలువురు అమ్మకాలు కొనుక్కోలు యధావిధిగా చేస్తున్నారు. రికార్డులో మార్చి ఎవరికి నచ్చినట్లుగా వారు చేస్తున్నారు జిల్లా యంత్రాంగం ఈ సర్వే నెంబర్ లో గల మొత్తం భూమిని సర్వే చేసి ప్రైవేట్ వ్యక్తుల చర నుండి భూమిని విడిపించి నిజమైన పేదలకు ఇవ్వాలని కోరారు. రాఘవేందర్ నర్సింలు భీమయ్య చందర్ రవి నరేష్ ఆంజనేయులు అశోక్ పెంటయ్య శ్రీశైలం శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారిణిగా సుజాత



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 04): ఆమనగల్లు మండల ప్రత్యేక అధికారిణిగా మహేశ్వరం ఏడిఏ సుజాత గురువారం బాధ్యతలు చేపట్టారు. సర్పంచ్‌లు, వార్డుసభ్యుల పదవీకాలం ముగిసన తరుణంలో ప్రభుత్వం పాలనా వ్యవహారాల కొరకు గ్రామాలలో ప్రత్యేక అధికారులను కేటాయించగా ఈనెల 4తో జడ్‌పిటిసి, ఎంపిపి, ఎంపిటిసిల పదవీకాలం ముగియడంతో మండల ప్రత్యేక అధికారిణీగా సుజాతను నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు మండల ప్రత్యేక అధికారిణీగా బాధ్యతలు చేపట్టిన సుజాతను గురువారం ఎంపిడిఓ కుసుమ మాధూరి, ఎంపిఓ శ్రీలత, ఏపిఓ మాధవరెడ్డి, మండలపరిషత్ ఉద్యోగులు, సిబ్బంది శాలువాలతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల పంచాయతి కార్యదర్శులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి చొరవతో అన్నీ విధాలుగా అభివృద్ధి

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 4): సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కొడంగల్ నియోజకరవ్గం అన్నీ విధాలుగా అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం బొంరాస్‌పేట్, ముద్దాయిపేట మీదుగా జానకంపల్లి కట్ట, మహంతీపూర్, దేవనూర్ వరకు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అభివృద్ధి పనులతో ఆయా గ్రామాల ప్రజల ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న కల నెరవేరనుందన్నారు. రోడ్డు పనుల ప్రారంభంతో జానకంపల్లి, మహంతీపూర్ గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న తిరుపతిరెడ్డి

వివిధ గ్రామాలకు చెందిన 87 మందికి కల్యాణ లక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ బొంరాస్‌పేట్, దుద్యాల మండలాల అధ్యక్షులు జి.నర్సిములుగౌడ్, ఆవుటి శేఖర్, పీఏసీఎస్ చైర్మన్ జయక్రిష్ణ, రాజేశ్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, మల్లికార్జున్, నర్సిములునాయుడు, దేశ్యానాయక్, క్రిష్ణ, రవిగౌడ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు తిరుపతిరెడ్డి పరామర్శ**

బొంరాస్‌పేట్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను తిరుపతిరెడ్డి పరామర్శించారు. దుప్‌చర్లలో నాగయ్య కుటుంబాన్ని పరామర్శించి కుమారుడికి ఔట్ సోర్సింగ్ ఉద్యోగం లేదా ఫార్మాసి విద్య అభ్యసించేందుకు సహాయం అందిస్తామన్నారు. జానకంపల్లిలో మోత్కుర్ వెంకటయ్య కుటుంబాన్ని పరామర్శించి పార్టీ తరపున అన్నీ విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బొంరాస్‌పేట్‌లో కుమ్మరి కిష్టయ్య తండ్రి చనిపోవడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు.

# జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డికి అభిమానులు, కాంగ్రెస్ నాయకుల సత్కారం

### ★5యేండ్ల పదవీకాలం పూర్తిచేసుకున్న జడ్‌పిటిసికి మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో సత్కార కార్యక్రమం

### ★ముఖ్య అతిధులుగా హాజరైన ఎంపి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డిలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 04): మాడ్గుల జడ్‌పిటిసి సభ్యులు, రంగారెడ్డి జిల్లాపరిషత్ వ్యవసాయశాఖ స్టాండింగ్ కమిటి సభ్యులుగా 5యేండ్ల పదవీకాలం పూర్తిచేసుకోవడాన్ని పురస్కరించుకొని గురువారం అప్పారెడ్డిపల్లి గ్రామంలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, మధుసూధన్, డిసిసి కార్యదర్శి, ఆర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మాముదిరాజ్, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డిలతో పాటు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈసందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సత్కార సభలో ఎంపి మల్లు రవి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు విరమణ అనేది వుండదని,జడ్‌పిటిసిగా పదవీకాలం పూర్తిచేసుకున్నప్పటికి అనునిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చొరవచూపాలని కోరారు. 5యేండ్ల కాలం జడ్‌పిటిసిగా పదవీబాధ్యతలు పూర్తిచేసుకున్న గౌరవరం ప్రభాకర్‌రెడ్డి ప్రజాసమస్యల పట్ల చిత్తశుద్ధి కలిగిన నేత అని కొనియాడారు. ఆయన తక్కువ మాట్లాడి, ఎక్కువ పనిచేస్తారన్నది ఈరోజు అప్పారెడ్డిపల్లిలో బిసి కమ్యూనిటీ హాల్ శంఖుస్థాపన సమయంలో ఆయనను ఎస్సీ కమ్యూనిటిహాల్ గురించి అడిగితే ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసినట్లు చెప్పడంతోనే తేటతెల్లమైందన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి హాయంలో ఈ ప్రాంతం అన్నివిధాలుగా అభివృద్ధి చెందునుందని, తొందరలోనే జరిగే ఉన్నతాధికారుల సమీక్షా సమావేశంలో ఉమ్మడి జిల్లాలో పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తితో పాటు స్థానికంగా పరిశ్రమల ఏర్పాటు, రైల్వేలైన్, కర్నూల్ జిల్లా నంద్యాల వరకు జాతీయ రహదారి నిర్మాణం వంటి ప్రధాన అంశాలకు పరిష్కారం లభించనుందని తెలిపారు. అంతకుముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో తాను శాసనమండలి సభ్యులుగా ఉన్నప్పుడు కాంగ్రెస్‌కు చెందిన జడ్‌పిటిసి అయినప్పటికి ప్రభాకర్‌రెడ్డి వివిధ సమస్యలను తనదృష్టికి తేవడంతో పరిష్కారానికి కృషిచేసినట్లు తెలిపారు. ఎమ్మెల్సీగా ఉన్న సమయంలో అప్పారెడ్డిపల్లి గ్రామానికి ఒక కోటి 30లక్షల రూపాయల నిధులు సిసిరోడ్లకు కేటాయించినట్లు తెలిపారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాప్రతినిధులుగా విరమణ పొందుతున్నప్పటికి ప్రాణమున్నంతవరకు ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ఆధ్వర్యంలో కృషిచేస్తామన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ఎమ్మెల్యేగా గెలిచిన రెండు నెలల్లోనే కల్వకుర్తి నియోజకవర్గంలో కెఎల్ఐ సాగునీటి కాలువకు భూములు కోల్పోయిన రైతులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను సంప్రదించి 19కోట్ల రూపాయల నిధులు విడుదల చేయించారని తెలిపారు. అదే విధంగా పదవీకాలం పూర్తిచేసుకునన జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తాను కేవలం జడ్‌పిటిసి పదవి నుండి మాత్రమే విరమణ పొందుతున్నానని, రాజకీయాల నుండి కాదని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి పదవులతో నిమిత్తం లేకుండ పనిచేస్తానని తెలిపారు. అనంతరం ఎంపి డాక్టర్ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలతో పాటు వివిధ గ్రామాల కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, జిపిఆర్ యువసేన నాయకులు జడ్‌పిటిసి ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయసంస్థ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య,మాడ్గుల మండల తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి, కలకొండ తాజా మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, అప్పారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పల్లేటి జంగమ్మయాదయ్య, నాగిల్ల మాజీ సర్పంచ్ బొజ్జ నరేందర్‌రెడ్డి, అందుగుల మాజీ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, సింగిల్‌విండో డైరెక్టర్ బొజ్జ జక్పాల్‌రెడ్డి, సుద్ధపల్లి మాజీ సర్పంచ్ గ్యార నర్సింహ్మా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌ప్రజాపతి, ఏర్పుల బిక్కయ్య, సూధిని కొండల్‌రెడ్డి, సూధిని శ్రీనివాస్‌రెడ్డి, సూధిని శరత్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గౌర్రె ఓంప్రకాష్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కిసాన్‌సెల్ ఉపాధ్యక్షులు కనగంటి కొండల్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల శేఖర్‌గౌడ్, మాడ్గుల మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కల్లు తిరుపతిరెడ్డి, ఇర్విన్ గ్రామకమిటి అధ్యక్షులు మామిడి శివగౌడ్, అందుగుల గ్రామకమిటి అధ్యక్షులు పందుల వెంకట్‌గౌడ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## దోమ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు



హన్మంతు రావును సన్మానిస్తున్న దృశం

దోమ, మేజర్‌న్యూస్ (జులై 04):

వికారాబాద్ జిల్లా దోమ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా యూత్ అండ్ స్పోర్ట్స్ అధికారి హనుమంత రావు నియమితులైన సందర్భంగా గురువారం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మహేష్ బాబు ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ... మండల అభివృద్ధికి తన వంతు కృషి అందిస్తానని అన్నారు. మండల ప్రజలు తనకు సహకరించాలని కోరారు.

## నవాబ్‌పేట్ మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్

### స్వాగతం పలికిన ఎంపిడిఓ అనురాధ



నవాబ్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 04): నవాబ్ పేట్ ఎంపీపీ పదవి కాలం ముగియడంతో ఆ బాధ్యతలను వికారాబాద్ జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అధికారి గోపాల్‌ను ఎంపిడిఓ అనురాధ సన్మానించిన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ గోపాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తనకు అప్పగించిన బాధ్యతలను నిర్వర్తిస్తాను. ప్రజలు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ అజయ్ కుమార్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రీతం నాయక్, మండలంలోని గ్రామాల నుంచి వచ్చిన పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌గా బాధ్యతలు స్వీకరించిన మల్లేశం



బాధ్యతలు స్వీకరిస్తున్న మల్లేశం.

ధారూర్, మేజర్ న్యూస్ (జూలై 04): మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలి పదవీకాలం ముగియడంతో గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు (ఎంపీపీ) స్థానంలో స్పెషల్ ఆఫీసర్ గా మల్లేశం ను నియమించారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకుంటానన్నారు. ఏమైనా సమస్యలు వస్తే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆయనకు తాసిల్దార్ సాజిదాబేగం,ఎంపీడీవో నర్సిములు, ఎంపీఓ షఫీఉల్లాఖాన్,మండల సిబ్బంది స్వాగతం పలికారు.

## దెబ్బడగూడ ఎంపీటీసీకి ఆత్మీయ వీడ్కోలు సన్మానం



కందుకూరు, ఏజర్‌న్యూస్ ( జూలై 04): ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు పూర్తి అయి పదివికాలం ముగియడంతో గురువారం దెబ్బడగూడ ఎంపీటీసీ సభ్యులు ఎల్మటి లక్ష్మీ దేవేందర్‌రెడ్డికి ఆత్మీయ వీడ్కోలు సన్మానం చేశారు. కార్యక్రమంలో నాయకులు జిట్ట రాజేందర్‌రెడ్డి, కొంతం జంగారెడ్డి, ఎగ్గిడి సత్తయ్య, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, కళ్లెం సుధాకర్‌రెడ్డి, సురసాని భూమిరెడ్డి, కల్లెం చెన్నారెడ్డి, టంకరి దేవేందర్‌రెడ్డి, బండ నర్సింహ, మోటే జంగయ్య, కంద నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టం

▶▶ కందుకూరు ఆర్డీవో సూరజ్ కుమార్ ▶▶ ప్రజా సమస్యల పరిష్కారానికి సహకరించిన అధికారులకు కృతజ్ఞతలు ఎంపీపీ, వైస్ ఎంపీపీ ▶▶ కందుకూరులో ఎంపీటీసీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం







కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): ప్రజా క్షేత్రంలో ప్రజలకు సేవ చేసే భాగ్యం రావడం అదృష్టమని కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్ కుమార్ అన్నారు. ఎంపీటీసీల ఐదు సంవత్సరాల పదివి కాలం ముగియడంతో గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవో సరిత అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, అధికారులు, కార్యాలయ సిబ్బంది పూలమాల,శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైనా ఎంపీడీవో మాట్లాడుతూ...విరమణ పదవికే కాని ప్రజా సేవకు కాదని పదవి కాలం ముగిసిన నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కరించే విధంగా చూడాలని అన్నారు. భవిషత్‌లో ప్రజల సహకారంతో వివిధ ఉన్నతమైన పదవులు చేపట్టి ప్రజా క్షేత్రంలో రావాలని సూచించారు.

★ప్రజా సమస్యల సమస్యల పరిష్కారం లక్ష్యంగా రాజకీయాలు, పార్టీలకతీంగా పని చేశామని ఎంపీపీ మంద జ్యోతి పాండు, వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు అన్నారు. గత ఐదు సంవత్సరాలలో ఎంపీటీసీలకు అరకొన నిధులతో గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలలో భాగస్వామ్యులం అయినందు అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కరానికి అధికారులు సహకరించారని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అధికారం ఉన్నా లేకపోయిన ప్రజా సమస్యలపై స్పందిస్తామని అన్నారు. గ్రామాలలోని ప్రజలు మాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, తహసీల్దార్ కె.గోపాల్, ఎంపీటీసీలు సురసాని రాజశేఖర్‌రెడ్డి, బొక్క జ్యోతి నర్సింహరెడ్డి, అచ్చన పద్మ పాండు, ఎల్మటి లక్ష్మీదేవేందర్‌రెడ్డి, రాజమ్మ, తాండ్ర ఇందిర దేవేందర్, సురమోని లలిత కుమార్, జి.సురేష్, బక్క మల్లేష్, వరికుప్పల బాల్‌రాజ్, మంచాల యాదయ్య, కాకి రాములు, సురసాని ఎల్లారెడ్డి, కోఆప్షన్ సభ్యులు సులేమాన్, నాయకులు లక్ష్మి నర్సింహరెడ్డి, ఎల్మటి దేవేందర్‌రెడ్డి, గౌర ప్రభాకర్, కొంతం జంగారెడ్డి, ఎండి. అఫ్జల్ బేగ్, షంషుద్దీన్,జిట్ట రాజేందర్‌రెడ్డి,సాధ పాండురంగారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఎకరానికి రైతుభరోసా అందించాలి

## - సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త






ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 04): తెలంగాణ తొలిముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటల సాగుకు అవసరమైన రైతుబంధును సకాలంలో విడుదల చేయడంతో అన్నదాతల కుటుంబాలు ఆనందంగా వుండేవని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వానాకాలం పంటల సీజన్ ఆరంభమై నెలరోజులు కావస్తున్నా నేటికి రైతుభరోసా పథకాన్ని అమలుచేయడం లేదని ఆమనగల్లు సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త ఆరోపించారు. పంటల పెట్టుబడులకు అవసరమైన క్రాప్‌లోన్లు బ్యాంకర్లు ఇవ్వడంలేదని, ప్రభుత్వం ఎకరాకు 15వేల రూపాయల చొప్పున ఇస్తామన్న రైతుభరోసా ఇవ్వకపోవడంతో రైతు కుటుంబాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆమనగల్లు సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. స్థానిక రైతువేదికలో చైర్మన్ గంప వెంకటేష్ గుప్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ఆమనగల్లు, కడ్తాల్ మండలాలోని వివిధ గ్రామాల రైతులు, రాజకీయపార్టీల నాయకులతో పాటు సింగిల్‌విండో పాలకవర్గసభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతుభరోసా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు ఎంత భూమినైతే సాగుచేస్తాడో ఆ భూమికి భరోసా పథకాన్ని అమలుచేయాలని కోరారు. అదేవిధంగా పట్టాదారు రైతులకు, కౌలు రైతులకు కూడ రైతు భరోసా ఇస్తానని ఎన్నికలకు ముందు ప్రకటించిన కాంగ్రెస్ నేడు కౌలు రైతుల ఊసే ఎత్తకపోవడంలో ఆంతర్యమేమిటని ఆయన ప్రశ్నించారు. వ్యవసాయానికి కావలసిన విత్తనాలు, ఎరువుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి పిఎసిఎస్ కార్యాలయాలకు తోడుగా నిల్చి రైతు సంక్షేమానికి పెద్దపీట వేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా ఈ సమావేశంలో వివిధ గ్రామాల రైతులు తమ తమ అభిప్రాయాలను వెల్లడి చేశారు. కొంతమంది రైతులు 10 ఎకరాల వరకు రైతు భరోసాలు ఇవ్వాలని తెలిపారు. సాగుచేసే ప్రతి ఎకరం భూమికి రైతు భరోసాలు అందజేయాలని మరికొందరు రైతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, ఎరువులను ధరలు తగ్గించాలని కోరారు. అదే విధంగా ఎక్కువ భూమి ఉన్న రైతుల పొలాలకు రైతు భరోసా ఇవ్వకుండా మిగిలిన డబ్బులను వ్యవసాయానికి సంబంధించిన పనులకు ఉపయోగించాలని, రైతు భరోసాలు చిన్న, సన్నకారు రైతులకు ఎక్కువ మొత్తంలో అందజేయాలని అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.అదేవిధంగా కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్‌గా వచ్చిన డిఆర్‌ఏఓ నాగలింగం చారిని ఆమనగల్లు, కడ్తాల్ ఉమ్మడి మండలాల పాలకవర్గం రైతుల తరఫున శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌సిఓ శారద, ఏఇఓ స్వాతి , సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, సింగిల్‌విండో డైరెక్టర్లు జోగు వీరయ్య, బెల్లి వెంకటేష్, చేగూరి వెంకటేష్,, రమేష్, శ్రీరాములు, దోడియా నాయక్, శ్రీపాల్, వెంకట్ రెడ్డి సింగిల్‌విండో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 04): నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడంతో పరీక్ష మళ్ళీ నిర్వహించాలని ఎన్ఎస్‌యుఐ, ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం విద్యా సంస్థల బంద్ విజయవంతం అయ్యింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధానకార్యదర్శి లిఖిత్, ఎన్ ఎస్‌యుఐ మండల అధ్యక్షుగు ఏలెటి ప్రభాకర్ మాట్లాడుతూ... దేశంలో 24 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన ఎన్టీఏ సంస్థను వెంటే రద్దు చేయాలని, నీట్ పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జీతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేశంలో ఇంత పెద్ద పరీక్ష స్కాం జరిగితే విద్యాశాఖమంత్రి స్పందించకపోవడం సిగ్గు చేటన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్షను రద్దు చేసిన మళ్ళీ నిర్వహించాలని అన్నా. దేశ వ్యాప్తంగా పరీక్ష పేపర్‌లు లీక్ అవుతుంటే ప్రధానమంత్రి ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నీట్ పరీక్ష మళ్ళీ నిర్వహించకపోతే విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నయన్, నవీన్ రాజ్, కుమార్, ప్రేమ్, అజయ్, సంపత్, శ్రీకాంత్,తదిత రులు పాల్గొన్నారు.

## బీజేఎంసీ 18వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలోని ఓంనగర్ కాలనీలో ఎస్ఎం లైన్ వాళ్లకు మంచినీటి సమస్యను దృష్టిలో పెట్టుకొని నూతన వాల్స్‌ను ఆయన వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల తాగునీటి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నూతన వాల్స్ వేయించామన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం విషయంలో తగ్గకుండా పని చేస్తున్నామన్నారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండటమే తమ ప్రధాన లక్ష్యమని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమురయ్య జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

### -చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య





చేవెళ్ళ, మేజర్‌న్యూస్ (జూలై 4) ః తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని, ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య తెలిపారు. దొడ్డి కొమురయ్య 78వ వర్థంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమ స్ఫూర్తిదాత దొడ్డి కొమురయ్య అని, ఆయన స్ఫూర్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన యోధుడని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. తెలంగాణ మలిదశ ఉద్యమానికి స్ఫూర్తి అని తెలిపారు. ఈకార్యక్రమంలో సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, కుర్మ సంఘం మండల అధ్యక్షులు వెంకటేశ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు ప్రభాకర్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, నాయకులు టేకులపల్లి శ్రీనివాస్, శంకర్, ఎర్ర మల్లేష్, పాండు, పెంటయ్యగౌడ్, కుమార్, సూర్యపేట శ్రీనివాస్, గంగి యాదయ్య, శ్రీను, రాంచెంద్రయ్య, దండు సత్తి, ప్రభులింగం తదితరులు ఉన్నారు.

## సుల్తాపల్లి-కవ్వగూడ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు సంగీతాసిద్దేశ్వర్



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 04) : కవ్వగూడ-సుల్తాన్‌పల్లి-కేబి దొడ్డి ఎంపీటీసీగా ఐదు సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా యాటకారి సంగీతాసిద్ధేశ్వర్ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. ఒక స్వతంత్ర అభ్యర్థిగా మాకు గొప్ప మెజార్టీ ఇచ్చిన మీ అందరికీ ఎప్పటికీ ఋపడి వుంటానని అన్నారు. మాకు పదవులు ముఖ్యమం కాదు ఎల్లప్పుడు మీ సేవలో వుండడమే మాకు ఆనందానిస్తుందని అన్నారు. మాకున్న పరిధిలో కొంచం నిధులతో మూడు గ్రామాలకు సమంగా అభివృద్ధి పనులు చేశామన్నారు. ఇక ముందు కూడా పదవి వున్నా లేకున్న సదా మీపేవలో వుంటానని ఈ సందర్భంగా సంగీతాసిద్ధేశ్వర్ తెలిపారు.

# పేద రైతుల భూములను తీసుకోవద్దు

● కొడంగల్‌లో గల సీలింగ్ భూములు తీసుకొని అభివృద్ధి చేయాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో సామాజిక ప్రజా సంఘాల నాయకుల తీర్మానం



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 4): అభివృద్ధి పేరుతో పేద రైతుల భూములను తీసుకోవద్దని, కొడంగల్‌లో ఉన్న 702 ఎకరాల సీలింగ్ భూములను తీసుకొని అభివృద్ధి చేయాలని సామాజిక ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కొడంగల్‌లో ఐబీలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గత 3 నెలల నుంచి కొడంగల్ మండలంలోని అప్పాయిపల్లి శివారులో గల సర్వే నెం.19లో సాగు చేసుకుంటున్న పేద రైతుల భూములను మెడికల్ కళాశాల నిర్మాణానికి తీసుకుంటామని అధికారులు చెప్పడం సరైంది కాదన్నారు. కొడంగల్ అభివృద్ధికి తాము వ్యతిరేకం కాదని, కానీ పేదల భూముల ను తీసుకోవడం సరైంది కాదన్నారు. కొడంగల్‌లో ఉన్న 702 ఎకరాల సీలింగ్ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని మెడికల్, పారా మెడికల్ కళాశాలలు, ఆసుపత్రులు, ప్రజ్బకు ఉపయోగపడే అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. కొడంగల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడాన్ని హర్షిస్తున్నామన్నారు. ఈ విషయంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించి సర్వే నెం.19లో గల పేద రైతుల భూములు తీసుకోకుండా అభివృద్ధి చేయాలని కోరారు. సమావేశంలో రైతు కూలీ పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పట్లోళ్ల నాగిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యం.వెంకటయ్య, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బుస్స చంద్రయ్య, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు కొత్తూర్ చంద్రయ్య, ఆర్‌టీఐ జిల్లా కన్వీనర్ దేవినోని గూడ వెంకటయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు ఎరన్‌పల్లి శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, డీబీఎస్‌యు నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిన్న కృష్ణ, ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సూర్యనాయక్, తెలంగాణ ఉద్యమకారుడు యం.శ్రీనివాస్, రంగారెడ్డిపల్లి కిష్టయ్య, సర్వే నెం.19లో గల రైతులు పకీరప్ప, అగ్గనూర్ మల్లేశ్, దుబ్బ బుగ్గప్ప, అమృతప్ప, కమలమ్మ, బుగ్గమ్మ పాల్గొన్నారు.

# మహిళ సాధికారత బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన సదస్సు



పరిగి రూరల్ మేజర్ న్యూస్ ( జూన్ 04)ః పరిగిమండల పరిధి తుంకుల గడ్డ గిరిజన గురుకుల బాలికల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళా సాధికార బృందం సభ్యురాలు జెండర్ స్పెషలిస్ట్ వరలక్ష్మి మాట్లాడుతూ.. విద్యార్థులకు చట్టాల గురించి వివరించారు. చట్టాలను ఉపయోగించుకొని సమాజంలో ఆడపిల్లలు రక్షణ రంగాలలో ముందు ఉండాలని కోరారుసమాజంలో లింగ వివక్ష చూపకుండా అమ్మాయిని అబ్బాయిని సమానంగా పెంచాలని వివరించారు. మహిళా సాధికారత బృందంలోని ఫైనాన్షియల్ లిటరసీ రాందాస్ మాట్లాడుతూ మహిళలు సమాజంలో జరుగుతున్న వివిధ రకాల పరిస్థితుల గురించి దృష్టిలో పెట్టుకొని ఆడపిల్లలు ఆర్థికపరంగా చాలా భారం అవుతున్నరని గమనించిన కేంద్రం ,రాష్ట్ర ప్రభుత్వాలు ఆడపిల్లల పైన ప్రభుత్వ పథకాలను ప్రవేశ పెట్టడం జరుగుతున్న భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సమృద్ధి యోజన ఆడ పిల్లలకు చాలా ఉపయోగకరమైనదన్నారు. ఈ పథకంలో వారి యొక్క తల్లిదండ్రులు పొదుపు చేయడానికి నెలకు 250 రూపాయల నుంచి 1,50,000 వరకు దగ్గరలో ఉన్న పోస్ట్ ఆఫీస్‌లో గాని బ్యాంకులలో గాని పొదుపు చేసుకోవడానికి అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వము ఆ డబ్బు పైన 8.2 శాతంగా వడ్డీ రేటుతో పొదుపు చేసిన డబ్బు ఆడపిల్లలకుపై చదువులు చదువుకోవడానికి పెళ్లిళ్లు మరియు ఇతరత్రా అవసరానికి ఉపయోగపడుతుందన్నారు. ఈ విధంగా మహిళలకు భరోసా కల్పించడం మహిళలకు వృత్తి ,వ్యాపారం చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణ సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ముద్రలోన్ సదుపాయం, పిఎం ఈజిపి ద్వారా రుణ సదుపాయం కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు, సాధికారత బృందం సభ్యులుతదితరులు పాల్గొన్నారు.



# ఐదేళ్లు ఇట్టే గడిచిపోయాయి

● ఎంపీపీ, జడ్పీటిసిలకు ఘన సన్మానం, వీడ్కోలు

● ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తాం ● మాజీ ఎంపీపీ మల్లేశం



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపిపి మల్లేశం

పూడూరు మేజర్ న్యూస్ (జులై 04)ః ఐదేళ్లపాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తూ పార్టీలకు అతీతంగా అందరికీ సమాన పనులు అందించిన గొప్ప వ్యక్తి మల్లేశం అని ఎంపీడీవో పాండు అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జడ్పీటిసి, ఎంపిటిసిలకు వీడ్కోలు ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ.. అధికారులు నాయకులు కలిసి పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమని అన్నారు. అధికారులతో కలిసి పలు అంశాలపై సమీక్ష సమావేశాలు నిర్వహించిన తర్వాతే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే వారమని గుర్తు చేశారు. అధికారులు సహచర ఎంపిటిసిలు సహాయ సహకారాలు అందించారని తెలిపారు. నిరంతరం ప్రజల్లోనే ఉంటూ సేవలు అందిస్తానని అన్నారు. అన్నివేళల్లో సహాయ సహకారాలు అందించిన అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎనికెపల్లి ఎంపీటీసీ సురేందర్ మాట్లాడుతూ... రెండు పర్యాయాలు తనను ఎంపీటీసీగా గెలిపించినందుకు గ్రామ ప్రజలందరికీ రుణపడి ఉంటానని అన్నారు. ఈ ఐదేళ్లపాటు ప్రజల మధ్యలో ఉంటూ అధికారులతో నాయకులతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇక ముందు కూడా ప్రజలకు సేవలు అందించడానికి ప్రత్యేక అధికారులకు సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసి మేఘమాలగుప్త, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు అయూబ్ ఖాన్, తాసిల్దార్ రమాదేవి, ఎంపీఓ సుందర్, ఏవో తులసీరామ్, ఏపీఓ రాములు, ఎంపీటీసీలు లక్ష్మణ్, ఆరిఫ్ ఖాన్ ,సల్మా తాజుద్దీన్, మస్రత్ ఆదిల్, నాగమణి, విఠలయ్య, యాదమ్మ ,పోచయ్య, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపిటిసిలకు వీడ్కోలు సమావేశం

# విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలను అందించిన విద్యాధికారి చంద్రప్ప తదితరులు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 04)ః మండల పరిధిలోని రామాపూర్ ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు ఉపాధ్యాయులు విశ్వం పంతులు ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ ప్రాంతానికి చెందిన వాసవి జ్యువెలర్స్ ప్రోపరేటర్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి చంద్రప్ప చేతులమీదుగా చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ... రామాపూర్ పాఠశాల విద్యార్థులకు గత 13 సంవత్సరాలుగా ఉచిత నోటు పుస్తకాలు ఇవ్వడం సంతోషకరమని, ప్రతి సంవత్సరం మాదిరిగా ఈరోజు కూడా విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అన్ని దానాల కంటే విద్యా దానం గొప్పదని గ్రహించిన వాసవి జ్యువెలర్స్ ప్రొపెరేటర్ బాలరాజు పాఠశాల విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాల అందించడం పట్ల విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకుని బాగా చదువుకోవాలన్నారు. ఈ సందర్భంగా వాసవి జ్యువెలర్స్ ప్రోపరేటర్ బాలరాజుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మొహీనుద్దీన్, ఉపాధ్యాయులు విశ్వం పంతులు, సిఆర్పి నర్సింలు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# ఐటీఐ ప్రవేశాలకు ధరకాస్తుల ఆహ్వానం

### ఐటీఐ ప్రిన్సిపాల్ పి.శంకరయ్య



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 04)ః జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఐటీఐ విద్యా సంస్థల్లో 2024-2025, విద్యా సంవత్సరానికి రెండవ విడత ప్రవేశానికి దరకాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గురువారం ప్రభుత్వ ఐటీఐ అల్వాల్ ప్రిన్సిపాల్/కన్వీనర్ పి. శంకరయ్య ఓ ప్రకటన విడుదల చేశారు.ఐటీఐ లో ప్రవేశాల కోసం జూలై 4వ తేదీ నుండి జులై 15వ, తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 10 వ తరగతి మార్కులు, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఐటీఐకి పదవ తరగతి, కొన్ని ట్రేడ్‌లకు 8 వ తరగతి అర్హతలు కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఎన్ని ఐటీఐ కాలేజీలకైనా ఎన్ని ట్రేడు కోర్సులకైనా ఒకటే ఆన్‌లైన్ దరఖాస్తు సరిపోతుందని వెల్లడించారు. 1.ఎలెక్ట్రిషియన్, 2.పిట్టర్,3.ఎలక్ట్రానిక్ మెకానిక్,4.మెకానిక్ డీజిల్,5.సివిల్, 6.వెల్డర్,7.ప్యాషన్ డిజైన్-టెక్నాలజీ, 8.సోలార్ టెక్నీషియస్ మరియు ఎలెక్ట్రికల్ సీట్ల ప్రవేశానికి దరకాస్తులు ఆహ్వానిస్తున్నారని, ఆసక్తిగల అభ్యర్థులు iti.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫో.నం. 8985415042లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ పి. శంకరయ్య సూచించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 4): సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమీషనర్ బలరాంనాయక్ అన్నారు. గురువారం మున్సిపల్ చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బందితో మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. వర్షాకాలం కావడంతో వాతావరణంలో మార్పుల కారణంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులతో పాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందన్నారు. ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఆరోగ్యం కాపాడుకునేందుకు కాచి వడపోసిన నీటిని తీసుకోవడం శ్రేయస్కరం అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ ఉషారాణి, వైద్య, మున్సిపల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మేము కూడా హిందువులమే : కార్పొరేటర్ అర్జున్

▶▶ పార్టీలకతీతంగా కాలనీల అభివృద్ధికి పాటుపడుతా.. ▶▶ రాజకీయం చేసే సమయం కాదు ఇది కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 04): బడంగ్పేట్ కార్పొరేషన్ సప్తగిరి కాలనీలో వినాయకుడి షెడ్డును తొలగించడం పట్ల భారతీయ జనతా పార్టీ నాయకులు తో పాటు కాలనీవాసులు రాజకీయం చేయడం సరైన పని కాదని కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్ ఆరోపించారు. మహిళల అభివృద్ధి కోసం డ్వాక్రా భవనానికి నిధులు మంజూరు కావడంతో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తొలగించడం జరిగిందని పేర్కొన్నారు. గురువారం నాడు ఆయన బడంగ్పేట్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... 2020లో సప్తగిరి కాలనీలోనీ సర్వేనెంబర్ 74లో దాదాపు 710 గజాల స్థలంలో డ్వాక్రా భవనం నిర్మించాలని మహిళలు కోరిన నేపథ్యంలో అక్కడ డ్వాక్రా మహిళల భవనం కొరకు అప్పటి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మేయర్ పారిజాత లతో మాట్లాడి అక్కడ డ్వాక్రా బిల్డింగుకు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, ఈ విషయాలు కాలనీవాసులతో కాలనీ సంఘాలతో మాట్లాడిన తర్వాతనే చర్య తీసుకోవడం జరిగిందని అనంతరం డ్వాక్రా భవన నిర్మాణం జరిగిన నేపథ్యంలో భారతీయులు హిందువులు పండుగలు జరుపుకునేందుకు పక్కనే ఉన్న కొంత స్థలంలో వినాయకుడి పండుగలు ఇతర శుభకార్యాలు జరుపుకునేందుకు కాలనీవాసులు ఆమోదం తెలపడం జరిగింది. ఇప్పుడు వచ్చి ఆ షెడ్డు కూలగొట్టారని రాజకీయం చేయడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. నర్సింగారావు అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అక్కడ డ్వాక్రా భవన నిర్మాణం జరిగిందని ఖాళీ స్థలంలో వినాయక మండపం ఏర్పాటు చేసుకోవడం జరిగిందని దానిని భారతీయ జనతా పార్టీ వారు రాజకీయం చేసి నిరాహార దీక్షలు పత్రికా సమావేశాలు ఏర్పాటు చేయడం శోచనీయమని అర్జున్ ఆరోపించారు. మేము కూడా హిందువులమే రాజకీయం చేసే సమయం కాదు కాలనీవాసులు కాలనీ అభివృద్ధిని కోసం అందరూ పాటుపడాలని పార్టీలకతీతంగా అభివృద్ధిని చేసుకుందామని స్థానిక కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ పేర్కొన్నారు.

## మండల ప్రత్యేక అధికారిగా ఎన్ సుభాషిణి భాధ్యతల స్వీకరణ



మంచాల, మేజర్ న్యూస్ (జులై 04) : మండల పరిషత్ అద్యక్ష పదవీకాలం బుధవారం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. మండల ప్రత్యేక అధికారిగా అడిషనల్ డిఆర్డివో ఎన్ సుభాషిణి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో భాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడివో భాల శంకర్, ఎంపీవో మధుసూదన చారి తో పాటు, కార్యాలయ సిబ్బందితో సమావేశమయ్యారు.

## చౌదర్‌గూడ బొల్లెవాని చెరువుకు పొంచివున్న ముప్పు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 04) : శంషాబాద్ మండల పరిధిలోని చౌదర్‌గూడ గ్రామ రెవెన్యూలో అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. 183వ సర్వే నెంబరులో 3.20 ఎకరాల్లో 111జీఓకి విరుద్ధంగా భారీగా ప్రహరీలు నిర్మిస్తున్నా... అధికారులు పట్టించు కోకపోవడం గమనార్హం. ఈ నిర్మాణాలకు క్రింద బాగంలో వందల ఏళ్లనాటి సాగు త్రాగునీటి చెరువు వున్నది. ఈ చెరువు చుట్టుప్రక్కల విచ్చల విడిగా నిర్మాణాలు చేపడుతున్నారు. దీనివల్ల చెరువు పూర్తిగా కలుషితమై జంతువుల త్రాగునీటికి తీవ్రమైన ఇబ్బంది కలుగుతుంది. చెరువుకు భారీ స్థాయిలో ముప్పు పొంచి వున్నది. ఈ నిర్మాణాలపై చౌదర్‌గూడ గ్రామ ప్రజలు అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని అంటున్నారు. వెంటనే రెవెన్యూ నీటిపారుదల అధికారులు ఈ నిర్మాణలపై చర్యలు తీసుకుని బొల్లెవాని చెరువును రంక్షించి చౌదర్‌గూడ రైతులను కాపాడాలని చౌదర్‌గూడ మాజీ వార్డు సభ్యులు తాళ్ల శ్రీనివాస్ గౌడ్ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు సమర్పించారు. వెంటనే చర్యలు చెపట్టకపోతే జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేస్తామని తాళ్ల శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా అన్నారు.

## మతిస్థిమితం లేని గర్భిణీని సఖి సెంటర్‌కు తరలింపు



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః చేవెళ్ల మండలంలోని ఎన్కేపల్లి చౌరస్తాలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న 9నెలల గర్భిణీని అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, సంబంధిత అధికారులు ఐసీడీఎస్ సూపర్ వైజర్ అనురాధకు సమాచారం ఇవ్వడంతో గురువారం ఐసీడీఎస్ అధికారులు, సిబ్బంతి పోలీస్ సహకారంతో కలిసి సఖి సెంటర్‌కు తరలించారు. మతిస్థిమితం లేని మహిళకు ఎవరు లేరని, తెలుగు కూడా రావడం లేదని తెలిపారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : కౌన్సిలర్ పత్తి ప్రవీణ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని ఎనిమిదవ వార్డులో ప్రజల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని వార్డు కౌన్సిలర్ పత్తి ప్రవీణ్ అన్నారు. గురువారం వార్డు పరిధిలో వార్డు కార్యాలయం, హెచ్ఎండబ్ల్యూస్ కార్యాలయం, డ్వాక్రా మహిళలకు సంబంధించి సమావేశ మందిరాన్ని రూ. 1.5 కోట్లతో పనులను ప్రారంభించారు. ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవతో పని చేస్తున్నట్లు వివరించారు. అందరి సమస్యలపై నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ వంటి సమస్యలతో పాటు ఇతర సమస్యలపైన సైతం దృష్టి కేంద్రీకరించామన్నారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉషారాణి, మాజీ వార్డు సభ్యురాలు పత్తిశోభ, రవి, ఆర్‌పిలు మస్రత్, స్రవంతి, డ్వాక్రా మహిళలు, యువ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు నూతన ఎస్.ఐ శ్రీనివాసులుకు సత్కారం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 04): ఆమనగల్లు మండల నూతన సబ్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులును గురువారం మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సత్కరించారు. ఈసందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల అధుపుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని వారు ఎస్.ఐ ని కోరారు. ఈ సందర్భంగా మండలంలో తరుచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుశాఖ ప్రత్యేక చొరవచూపాలని శ్రీనివాస్‌రెడ్డి నూతన ఎస్.ఐ శ్రీనివాసులుకు విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కుమారునితో సహా తల్లి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 04): కుమారునితో సహా తల్లి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.బాలాపూర్ మండల్,జల్ పల్లి గ్రామం, శ్రీరామ కాలనీకి చెందిన 25 సంవత్సరాల ఓర్సుల మన్నెంకు 6 సంవత్సరాల క్రితం 22 సంవత్సరాల అఖిలతో పెద్దల సమక్షంలో వివాహం జరిగింది. వివాహం అనంతరం వారికి ఒక మగ బిడ్డ జన్మించాడు.కొన్ని రోజులుగా అతని భార్య ఫోన్ లో ఎవరితో మాట్లాడుతుందని గమనించి, గత నెల 30న ఉదయం 9:15 గంటలకు అతని భార్యకు ఫోన్ వచ్చిందనే కారణంతో అతని భార్యను మందలించాడు. అతని భార్య ఆ విషయాన్ని మనసులో ఉంచుకొని తన కొడుకుతో కలిసి ఇంటి నుండి వెళ్లిపోయి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో అతడు తన భార్య గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో బంధువులలో వద్ద వెతికిన ఫలించలేదు.అయితే ఆనుమయ్య జిల్లా, చింతమాకులపల్లి గ్రామానికి చెందిన 30 సంవత్సరాల వెంకటేష్ అనే వ్యక్తి తన భార్యను తీసుకెళ్లి ఉండవచ్చని అనుమానం వ్యక్తం చేస్తూ, ఒర్సుల మన్నెం పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## మండల స్పెషల్ అధికారిగా ఎస్. వెంకట్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04):మండల పరిషత్ పదివికాలం ముగియంతో మండల పరిషత్‌లో ప్రత్యేక పాలనకు ఆసన్నయింది. కందుకూరు మండల ప్రత్యేక అధికారి ఆడిట్ జిల్లా డిప్యుడి డైరెక్టర్ కె. సురేష్ గురువారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు ఎంపీడీవో సరిత, ఎంపీవో విజయలక్ష్మి, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## భర్తను కొట్టిచంపిన భార్య, అత్త



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 04): భర్తను కొట్టిన చంపిన భార్య, అత్త సంఘటన కందుకూరు మండలంలో చోటు చేసుకుంది. మృతుని అక్క బండారి బాలమణి కందు కూరు పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు మేరకు సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ సమీపంలో తమ తమ్ముడు కంచుకట్ల పరమేష్ చనిపోయి ఉన్నాడని పోలీసులకు తెలుపగా పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్ళి చూడగా రమేష్ శరీరం నిండా రక్తంతో కూడిన గాయాలతో గాయపడి చనిపోయి ఉన్నాడని తెలిపారు. మృతికి కారణాలు తెలుసుకోగా భార్య స్వప్న,అత్త చుక్కమ్మలు బుధవారం రాత్రి కర్రలతో కట్టి చంపినారని తెలిపారు. కేసు నమెదు చేసుకుని శవ పంచానామ చేసి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## రైతుల సలహాలు ప్రభుత్వానికి నివేదిస్తాం : డిసివో దాత్రిదేవి



మంచాల, మేజర్ న్యూస్ (జులై 04) : రైతుల సలహాలను పలు సూచనలను ప్రభుత్వానికి నివేదిస్తామని డిసివో దాత్రిదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ చైర్మెన్ వెదిరె హన్మంత్ రెడ్డి అద్యక్షతన అత్యవసర సమావేశాన్ని నిర్వహించారు. రైతుల ప్రత్యేక మహాజన కార్యక్రమాన్ని నిర్వహించి సలహాలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిసివో మాట్లాడుతూ రైతుకు ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసాతో పాటు రుణమాఫీ ఇవ్వాలని ఆలోచనతో రైతుల సలహాలు సూచనలు తీసుకోవడానికి ప్రతి మండలంలో ఈ సమావేవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఐటీ కట్టే వారికి రైతు భరోసా పథకం నుంచి తొలగించాలని ఆలోచనలతో ప్రభుత్వం ఉందన్నారు. 10 ఎకరాలలో సాగు చేసుకుంటున్న రైతులకు రైతు భరోసా పథకం వర్తింపజేయాలని రైతులు కోరారు. మంచాల మండలంలో గుట్టలు, రాళ్లు కలిగిన భూములు అధికంగా ఉండడం వలన సాగు చేసిన చేయకపోయిన రైతు భరోసా పథకం వర్తింపజేయాలన్నారు. మండలంలోని చాలా మంది రైతులు లావణి, పోడు భూములకు పట్టా పుస్తకాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ యాదయ్య, మండల వ్యవసాయ అధికారి జ్యోతిశ్రీ, సీఈవో శ్రీనివాస్, డైరెక్టర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపిడిఓ చొరవతో పందుల స్వైర విహారానికి కట్టడి



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 04): ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గతకొంత కాలంగా పందుల స్వైర విహారంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలతో పాటు న్యాయస్థానం, ఎక్సైజ్ కార్యాలయానికి వచ్చే అధికారులు, నాయకులు ఫిర్యాదు చేసినట్లు ఆమనగల్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి కుసుమమాధూరి తెలిపారు. ఈ మేరకు పందుల స్వైర విహారానికి వెంటనే చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమీషనర్ వసంతకు సిఫారస్ చేయడంతో వెంటనే స్పందించిన ఆమె పందుల పెంపకందారులను హెచ్చరించి మండల పరిషత్ ఆవరణలో పందులను నిలువరించినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ మేరకు గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు మండల పరిషత్ ఆవరణలో సంచరిస్తున్న పందులను వాటి పెంపకందారులు తరలించినట్లు ఎంపిడిఓ కుసుమమాధూరి వివరించారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 4): అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ మండలంలోని లక్ష్మీపల్లి, రుద్రారం గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా లక్ష్మీపల్లి, సంగాయిపల్లి గ్రామాల మధ్యలో బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవతో కోట్లాది రూపాయలతో కొడంగల్ నియోజకవర్గంలోని అన్నీ మండలాలు, గ్రామాలు, తండాల్లో అభివృద్ధి చేపట్టడం జరుగుతుందని తెలిపారు.

**లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ**

పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ సహాయం అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. గురువారం కొడంగల్‌లో నియోజక వర్గనని 205 మంది లబ్దిదారులకు రూ.1 కోటి 39 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి సీఎం సహాయ నిధితో ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ ఆథారిటీ ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి, కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్, కోస్గి, మద్దూర్, దుద్యాల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్, నర్సిములుగౌడ్, వెంకట్రావ్, రఘువర్ధన్‌రెడ్డి, ఆవుటి శేఖర్, మండల వర్కింగ్ ప్రసిడెంట్ ఆనంద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ముద్దప్పదేశ్‌ముఖ్, పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్‌గుప్త, పట్టణ అధ్యక్షుడు నయీం, పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ దాము, కౌన్సిలర్ శంకర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సి.బాల్‌రాజ్, వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు పకీరప్ప, కాశప్ప, నాయకులు భాస్కర్, రాంరెడ్డి, రాజునాయక్, జీ.రాము, రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.



లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న
కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

# రైతులకు అందుబాటులో ఎరువులు విత్తనాలు

● మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు




దోమ, మేజర్‌న్యూస్ (జులై 04): రైతులకు ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు అన్నారు. గురువారం పరిగి నియోజక వర్గం దోమ మండల కేంద్రంలోని అగ్రోస్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పలు రిజిష్టర్ లను పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి రోజూ స్టాక్ వివరాలను నమోదు చేయాలన్నారు.రైతులకు అవసరమైన ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, సకాలంలో విత్తనాలు విత్తుకుని దిగుబడులు సాధించాలని అన్నారు. పంటల సాగులో మెలకువలు పాటించాలని అన్నారు.

## దోమ మండలం నుండి బడేంపల్లి గ్రామానికి

# బస్సు సౌకర్యం కల్పించాలి

## నరేష్



దోమ, మేజర్‌న్యూస్ (జులై 04): దోమ మండలం ప్రాంతంలోని బడెంపల్లి గ్రామంలోని ఎలాంటి రవాణా సౌకర్యం అందుబాటులో లేవు కాబట్టి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు చాలా ఇబ్బందికరంగా మారిందని బడెంపల్లి యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఏ పనికి పోవాలన్న ఎలాంటి ఇతర సౌకర్యాలు లేనందున తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. బస్సు డిపో మేనేజర్ దయవుంచి ఉదయం 8: 30 నిమిషాలకు ఒక బస్సును నడిపించి నట్లయితే చుట్టుపక్కల గల బడేంపల్లి తో పాటు కొండేపల్లి గంజిపల్లి ఇతర నాలుగు తండాలకు దోమ మండల కేంద్రానికి ఇతర ప్రాంతాలకు వెళ్ళుటకు ఉపయోగపడుతుందని అన్నారు. ముఖ్యంగా బస్సు లేకపోవడం వలన పేద విద్యార్థులుపై చదువుల కోసం వెళ్లలేకపోతున్నార న్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు సౌకర్యం పేద విద్యార్థులు పొందలేకపోతు న్నారని తెలిపారు.

# ఘనంగా దొడ్డి కొమురయ్య : 78వ వర్ధంతి



కీసర, మేజర్ న్యూస్:
నాగార కురుమ సంఘం ఆధ్వ ర్యంలో తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 78వ వర్ధంతి వేడుకలు వైభవంగా జరిగాయి. గురువారం నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డితో పాటు వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, కీసర ఎస్పై నాగరాజు, కౌన్సిలర్లు బిజ్జా శ్రీనివాస్ గౌడ్, కౌకుంట్ల మమత కృష్ణారెడ్డి గారు అన్నం రాజు లావణ్య శ్రీనివాస్ గారు, అన్నం రాజు సుమిత్ర సురేష్, మేడ్చల్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు చీర సురేష్ కురుమ, మాజీ వార్డు సభ్యులు చిన్నంరాజు సాయినాథ్ గౌడ్, నాగారం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి, నాగారం బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, నాగారం తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొండ జంగారెడ్డి, బిజెపి యువనేత కౌకుంట్ల రాహుల్ రెడ్డి, కెవిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు గొరిగే నరసింహ కురుమ, నాగారం కురుమ సంఘం అధ్యక్షులు జన్నే యాదగిరి కురుమ, ఉపాధ్యక్షులు చిన్నం పాండు కురుమ, పోతరాజు రవి కురుమ, ప్రధాన కార్యదర్శి నోముల నాగరాజు కురుమ, కౌడే వీరస్వామి కురుమ జల్లి ఉమేష్ కురుమ కోశాధికారి జోగు రాములు కురుమ, చీర నవీన్ కురుమ గౌరవ సలహాదారులు గౌర గణేష్ కురుమ, చిన్నం భాస్కర్ కురుమ, మాయ కోటి అంజయ్య కురుమ, ఎమ్మె మహేశ్వర్ కురుమ, చెట్టుకూరి నాగార్జున కురుమ, నందా నరేష్ కురుమ, కార్యవర్గ సభ్యులు బుగ్గ నరేష్ కురుమ, కేమిడి సంపత్ కురుమ, బర్మరాజు కురుమ, మాయ కోటి నరసయ్య కురుమ, మజ్జిగ కృష్ణ కురుమ, ఆల్దే కొండల్ కురుమ మరియు కుల బాంధవులు దొడ్డి కొమ్మరయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# ఐదు సంవత్సరాల పోరాటంలో సహకరించిన అందరికీ ధన్యవాదాలు

## గోనె హనుమంత రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జూలై 04): ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తయిన సందర్భం గా నాకు సహకరించిన ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు తెలిపిన ఎంపీట ీసీల ఫోరం అధ్యక్షుడు గోని హనుమంత్ రెడ్డి. గురువారం మూడు చింతలపల్లి మండలం కేశవ రంలో వారు మాట్లాడుతూనన్ను 1200 భారీ మెజార్టీ గెలిపించినటువంటి కేశవరం, నాగిశెట్టిప ల్లి, అద్రస్ పల్లి, కేశవరంతండా, ఎల్లగూడెం గ్రా మ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఏవైతే ప్రజల సమస్యలు అధికా రుల దృష్టికి తీసుకు వెళ్లిన సందర్భంలో సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారా నికి సకరించినటువంటి మండల స్థాయి అధికారులకు ధన్యవాదాలు తెలియపరి చారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో ప్రజా సమస్యలపై పోరాటం చేసిన సంద ర్భంగా నాకు ఎల్లవేళలా తోడ్పాటు అందించినటువంటి పత్రిక మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. నాతో కలిసి పని చేసినటువంటి మూడు గ్రామాల సర్పం చులకు వార్డు సభ్యులకు పంచాయతీ కార్యదర్శులకు ముఖ్యంగా బిల్ కలెక్టర్లకు అందరికీ కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, పదవి ఉన్నా లేకుండా ప్రజా పోరాటంలో ఎల్లవేళలా సహకరిస్తానని తెలిపారు.

# రైతుల భూ సమస్యల పరిష్కారంలో ఇబ్బందులకు గురి చేయొద్దు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



దుద్యాల గ్రామంలో అధికారులు, ప్రజలతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్

బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (జులై 4):
రైతుల భూ సంబంధిత సమస్యల పరిష్కారంలో అధికారులు ఇబ్బందులకు గురి చేయొద్దని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ అన్నారు. గురువారం దుద్యాల మండలంలో పర్యటించిన కలెక్టర్ తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులను తన తనిఖీ చేసి పెండింగ్ దరఖాస్తులను పరిశీలించారు. ధరణిలో సమస్యలను అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. ఇదీలా ఉండగా జిల్లా కలెక్టర్ పర్యటనతో గురువారం ఒక్క రోజే పెండింగ్‌లో ఉన్న 37 భూ సంబంధిత సమస్యలను అధికారులు పరిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్, దుద్యాల తహసీల్దార్ దానయ్య తదితరులు ఉన్నారు.

# రైతుల అభిప్రాయాలను ప్రభుత్వానికి చేరవేస్తాం

● పిఏసిఎస్ చైర్మన్లు పి. అంజిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జూలై 04):
రైతు భరోసా పథకం పై రైతులు వెల్లడించిన అభిప్రాయాలను రైతులకు చేరవేస్తామని మేక వనం పల్లి మోమిన్ పెట్ పిఏసిఎస్ చైర్మన్లు పట్లోళ్ల అంజిరెడ్డి బండ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.
రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సమక్షంలో నోట్ చేసుకున్నారు. పలువురు రైతులు తమకు రైతుబంధు రావడంలేదని సభ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మేనేజర్ నారాయణ రెడ్డి వైస్ చైర్మన్ వినయ్ కుమార్ వ్యవసాయ శాఖ అధికారి జయశంకర్ సీఈఓలు శేఖర్ బాలకృష్ణ ఏఈఓలు చంద్రిక పెంటయ్య సిబ్బంది రవికుమార్ యాదయ్య మహమ్మద్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మురికి కూపంగా జల్ పల్లి

- ఎక్కడ చూసినా చెత్త చెదారం
- మొదలు కానీ నాలాల పూడికతీత
- సర్వసభ్య సమావేశంలో కేటాయించిన నిధులకు శ్వేత పత్రం విడుదల చేయాలి
- జల్ పల్లి మున్సిపల్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ డిమాండ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 04): గ్రేటర్ హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్న జల్ పల్లి మున్సిపాలిటీ మురికి కూపంగా మారి పోయిందని జల్ పల్లి మునిసిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్ అన్నారు. ఇటీవల జల్ పల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో బక్రీద్ పండుగ, వర్షాకాలం సమస్యలపై సర్వసభ్య సమావేశం జరగగా నాలాల పూడిక తీత పనులు, బక్రీద్ సందర్భంగా వ్యర్థాలు వేయడానికి కవర్లు, వ్యర్థాలు తరలించడానికి వాహనాలకు 64 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్టు జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ తెలిపారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్న ఎక్కడ కూడా పనులు ప్రారంభించిన దాఖలాలు కనిపించడం లేదని ఆరోపించారు. జల్ పల్లి మునిసిపాలిటీలోని కాలనీల రోడ్లపై మురిగు నీరు పారుతున్నదని ప్రధాన రహదారులపై ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయన్నారు. మున్సిపాలిటీలో మురికి కాలువలలో మట్టి పేరుకుపోయిందని చిన్నపాటి వర్షానికి కాలువలు పొంగిపొర్లుతున్నాయన్నారు. దీనివల్ల దోమలు వృద్ధి చెంది ప్రజలు రోగాల పాలవుతున్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రకుంట నుండి పహాడిషరీఫ్ వరకు శ్రీశైలం ప్రధాన రహదారిపై ఎక్కడ చూసినా మురికి చెత్త,చెదారం దర్శన మిస్తున్నాయన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలోని 28 వార్డులలో పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుందన్నారు. శ్రీశైలం ప్రధాన రహదారి ఎర్రకుంట వద్ద గత సంవత్సర కాలంగా మురికి నీరు పారుతుండడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్నది ప్రతిరోజు వేలాది వాహనాల రాకపోకలు జరిగే ఈ రోడ్డు గుంతల మయంగా మారడంతో వాహనదారు లు ప్రమాదాల బారిన పడే ప్రమాదం పొంచి ఉందన్నారు. సంవత్సర కాలంలో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారని గుర్తు చేశారు. సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న జల్ పల్లి మునిసిపాలిటీ కమిషనర్, సంబంధిత అధికారులు గానీ ఇటువైపు కన్నెత్తి చూడడం లేదన్నారు.



ఇప్పటికైనా మునిసిపాలిటీ ఉన్నత అధికారులు బస్తీలలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని, లేనిచో మున్సి పాలిటీలో జరుగుతున్న అవినీతిపై ఉన్న తాధికారులకు ఫిర్యాదు చేసి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జల్ పల్లి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హమేద్ హెచ్చరించారు.

# అటవీ సంపదను కాపాడుకోవాలి

- జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 04): జిల్లాలోని అన్ని శాఖల సమన్వయంతో అటవీ సంపదను కాపాడుకోవాలని జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్ అన్నారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలులో వివిధ అంశాలపై జిల్లా, మండల స్థాయి అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సులో మాట్లాడుతూ, వనమహోత్సవం కార్యక్రమంలో జిల్లాలో ఈ సంవత్సరం 40 లక్షల 48 వేల టార్గెట్ ప్రకారం మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ కూడా అటవీ భూములు అన్యాక్రాంతం కావడానికి అవకాశం ఇవ్వకూడదని, ఎక్కడైనా అన్యాక్రాంతం అవుతున్నట్లు దృష్టికి వస్తే తక్షణమే పోలీసు, రెవెన్యూ దృష్టికి తీసుకురావాలని, కొత్తగా అన్యాక్రాంతంపై కఠినంగా వ్యవహరించాలని, ఎఫ్ఆర్వోలు వారి పరిధిలో అటవీ భూముల సరిహద్దులను ఏర్పాటు చేయాలని ,ఆటవి భూముల పరిరక్షణలో అందరు కలిసి పని చేయాలనీ తెలిపారు. వన మహోత్సవం కింద నాటిన ప్రతి మొక్క బతకాలని, మొక్కలు నాటేందుకు సరైన స్థలాలను ఎంపిక చేయాలని, అన్ని ప్రభుత్వ సంస్థలు, రహదారులకు ఇరువైపులా తప్పనిసరిగా మొక్కలు నాటాలని, ఏ కార్యాలయం, రహదారి మొక్కలు నాటకుండా వదలకూడదని, గుంతల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని, జిల్లా స్థాయి కార్యక్రమం తోపాటు, నియోజకవర్గాల లో మొక్కలు నాటేందుకు సంసిద్ధంగా ఉండాలని, సంబంధిత శాసనసభ్యులను మొక్కలు నాటే కార్యక్రమానికి ఆహ్వానించాలని జిల్లా అధికారులు వారికి నిర్దేశించిన లక్ష్యం ప్రకారం మొక్కలు నాటడాన్ని పూర్తి చేయాలని ఆయన తెలిపారు. జిల్లా అటవీ శాకాధికారి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ, అటవీ సంపదను కాపాడేందుకు పోలీస్, రెవెన్యూ అధికారుల సహకారామందించాలని అన్నారు. పిపిటి ద్వారా అటవీశాఖ చేసే పనులపై వివరించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పి రవీందర్ రెడ్డి, డిఆర్డిఏ శ్రీనివాస్, డిపిఓ జయసుధ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

# కారులో మృతదేహం కలకలం

– కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న నార్సింగి పోలీసులు

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : కారులో మృతదేహం కలకలం సృష్టించింది. మూడు రోజుల నుంచి ఓ కారు ఒకే దగ్గర పార్కు చేసి ఉండటంతో అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు వివరాలను సేకరించారు. క్లూస్ టీం బృందాలను రంగంలోకి దింపి దర్యాప్తును ముమ్మరం చేశారు. వివరాల ప్రకారం.. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని హైదర్‌షాకోట్ శాంతినగర్ కాలనీలో గుర్తు తెలియని మృతదేహం కారులో ఉన్నట్లు స్థానికులు గుర్తించారు. మూడు రోజులుగా ఒకే చోట కారు పార్కు చేసి ఉండటంతో కారులో నుంచి దుర్గంధం వస్తుండటంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు సంఘటన స్థలానికి వచ్చిన పోలీసులు వివరాలను సేకరించారు. మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కారులోకి మృతదేహం ఎలా వచ్చింది ? ఎవరు హత్య చేశారు ? ఆత్మహత్య చేసుకున్నాడా అనే కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తులో ఉంది.



# మండల పరిషత్ సభ్యులకు ఘనంగా వీడ్కోలు



మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జులై 04): మోమిన్ పేట్ మండల పరిషత్ సభ్యుల వీడ్కోలు సమావేశం బుధవారం మండల పరిధిలోని బి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా ఎంపీపీ వసంత వెంకట్ అధ్యక్షతన ఎంపీపీ జడ్పిటిసి మండల పాలక వర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి జడ్పీ వైస్ చైర్మన్ విజయకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి ప్రజల మండల స్థాయి అధికారుల సహకారంతో మండలాన్ని ఎంతో ముందుకు సాగించామని ఆయన అన్నారు. ప్రతి ప్రజా ప్రతినిధికి పదవి విరమణ తప్పదని పదవిలో ఉన్నప్పుడే ప్రజలతో సన్నిహితంగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆర్ మనోహర్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ మానస ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ ఎంపీడీవో యాదగిరి, మహేశ్వరం ఎంపీడీవో శైలజ రెడ్డి, జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత నాసన్పల్లి నరసింహారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బోర్డ్ ద్ పటేల్, ఆయా గ్రామాల మండల పరిషత్ పాలకవర్గ సభ్యులు నాయకులు ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి

## విద్యాసంస్థల బంద్‌లో ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి




మాట్లాడుతున్న ఆర్ఎస్‌యు జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి

కొడంగల్, మేజర్ న్యూస్ (జులై 4): కేంద్ర ప్రభుత్వం బీజేపీ హాయంలో ఇప్పటికి 65 సార్లు పేపర్ లీకేజీలు జరిగాయని, ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని రెవెల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌లో భాగంగా గురువారం రాష్ట్ర అధ్యక్షుడు భీమారాజు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్‌లో ఆయన పాల్గొని మాట్లాడారు. నీట్ పరీక్షల్లో జరిగిన అవకతవకలకు కారణంగా దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. నీట్‌లో అవకతవకలు జరిగాయిన స్పష్టంగా అర్థం అవుతున్నా పార్లమెంట్‌లో దేశ ప్రధాని నరేంద్రమోదీ, విద్యాశాఖ మంత్రి చర్చించకపోవడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. నీట్‌లో జరిగిన పేపర్ లీకేజీలపై సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలన్నారు. నీట్ పరీక్షను మళ్లి నిర్వహించి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వ విద్యారంగంలో సమూల మార్పులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. కార్పోరేట్ విద్యకు ప్రాధాన్యత ఇవ్వడంతో పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యు రాష్ట్ర నాయకుడు బాలు, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు చంద్రకిరణ్, ఉపాధ్యక్షుడు అశోక్, శేఖర్, శ్రీకాంత్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అనంతగిరి ఫారెస్టులో విచ్చల విడిగా సినిమా షూటింగ్‌లు పట్టించుకోని ఫారెస్టు అధికారులు



మంటలు పెట్టి చిత్రీకరిస్తున్న షూటింగ్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జులై 04): అనంతగిరి రిజర్వ్ ఫారెస్ట్‌లో విచ్చల విడిగా సినిమా షూటింగ్‌లను చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రీకరణలో మంటలు పెట్టి మరీ షూటింగ్‌ను కొనసాగిస్తున్నారు. గత 3 రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండా షూటింగ్‌ను నడిపిస్తున్నారు. ఫారెస్టులో షూటింగ్ చిత్రకరించే నిర్వహకులు కొన్ని నియమ నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. కాని ఈ మద్య కాలంలో జరిగే షూటిగ్ నిర్వహకులు ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా షూటింగ్‌లు చేసి పచ్చని అడవిని కాలుష్యమయం చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ఫారెస్టు అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంతో వారిపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. షూటింగ్ నిర్వహకులు ఇచ్చే మామూళ్లకు అలవాటు పడిన ఫారెస్టు అధికారులు అడవి రక్షణను గాలికి వదిలేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

# ప్రతిపక్షంలో కొనసాగుతూ మండల అభివృద్ధికి కృషి చేశాం

▶▶ ఐదేళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారం మరువలేనిది ▶▶ జడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ ఎంపిపి నిర్మల శ్రీశైలంగౌడ్

▶▶ ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో భావోద్వేగానికి గురైన ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్



తలకొండపల్లి మేజర్ న్యూస్ (జులై 04) : ప్రతిపక్ష హోదాలో కొనసాగుతూ పక్షపాత ధోరణికి చోటు లేకుండా పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధికి కృషి చేశామని ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అన్నారు. మండల పరిషత్ పాలకవర్గం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఎంపీడీవో శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్ అధ్యక్షతన కొనసాగిన ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు గత ఐదు సంవత్సరాల పరిపాలనలో జరిగిన తమ అనుభవాలను పంచుకున్నారు. గ్రామాల అభివృద్ధికి కొంతమంది అధికారులు ఇబ్బందులకు గురిచేసిన అధికారుల సహకారం మరువలేనిదని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి సభలో వాగ్విధానానికి దిగిన సభ్యులమంతా పార్టీలను పక్కకు పెట్టి సోదరా భావముతో కలిసి పోయే వారం అని తెలిపారు. అధికారుల సమన్వయంతో గ్రామాల్లో అభివృద్ధికి తమ వంతు బాటలు వేశామని అన్నారు. కుటుంబ సభ్యులుగా ఐదు సంవత్సరాలు కలిసిమెలిసి మండల అభివృద్ధిలో పాలు పంచుకున్న తాము దూరం అవుతున్నందుకు బాధగా ఉందని ఎంపీటీసీలు ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల్లో ఉన్నా లేకున్నా ఎప్పటికీ ప్రజల్లో ఉంటూ ప్రజాసేవ చేస్తామని తెలిపారు. గ్రామ సమస్యల పరిష్కారంలో ఎంపీపీ, జడ్పిటిసి చూపిన చొరవ సహకారం మరువలేనిది అన్నారు. మండల పరిషత్ అధ్యక్షురాలు తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఐదేళ్ల పరిపాలనలో ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారం మరువలేనిది అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పటికీ సమిష్టి నిర్ణయాలతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఎంపీపీ తెలిపారు. ఎక్కడ కూడా పక్షపాత ధోరణి అవలంబించకుండా గ్రామాల అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయిస్తూ ప్రగతికి బాటలు వేశామన్నారు. ఐదేళ్ల పదవీకాలంలో తనపై ఎలాంటి మచ్చ లేకుండా పూర్తి చేసినందుకు తనకు ఎంతగానో గర్వంగా ఉందన్నారు. తనకు రాజకీయ అనుభవం లేకున్నా వెన్ను తట్టి అండగా నిలిచి ప్రోత్సహించిన జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మేలు ఎప్పటికీ మరువలేనిదని, తన వెన్నంటే ఉంటూ తన భర్త యొక్క ప్రోత్సాహం ఎంతో గొప్పదని భావోద్వేగానికి గురై ఎంపీపీ కంటతడి పెట్టారు. తన ఐదేళ్ల పదవీకాలంలో తనకు సహకరించిన అధికారులకు, ఎంపీటీసీలకు, సిబ్బందికి ఆమె అభినందలు తెలిపారు. అనంతరం జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మాట్లాడుతూ ఐదేళ్ల పరిపాలనలో ప్రతిపక్షంలో కొనసాగుతూ మండల అభివృద్ధికి తన సొంత డబ్బులు ఖర్చు చేయడం జరిగిందన్నారు. జిల్లా సర్వసభ్య సమాశంలోపోరాడి 2 కోట్ల 80 లక్షల జడ్పీ నిధులు సాధించి మండల అభివృద్ధి చేశామని ఆయన తెలిపారు. గడిచిన ఐదు సంవత్సరాలలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు 97% రైతు బీమా 96% సాధించామన్నారు. రంగారెడ్డి జిల్లాకు 540 స్ప్రింక్లర్ కిట్లు మంజూరు అయితే 460 మండల రైతులకు ఇప్పించడం జరిగిందన్నారు. మండలంలో కరెంటు లూజ్ పోల సమస్య నివారించడానికి 500 కరెంటు స్తంభాలు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. మండలంలో నిరుపేదల ఇళ్ల నిర్మాణానికి తన సొంత డబ్బులు 14 కోట్ల 80 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. పేదరికంతో విద్యకు దూరమైన నిరుపేదల చదువులకు 1 కోటి 28 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా ప్రతిపక్ష పార్టీలో కొనసాగుతూ తన సొంత డబ్బులతో మండలాభివృద్ధికి కృషి చేశానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కరోనా సమయంలో తన ఇద్దరు కుమారులు డాక్టర్ అఖిల్ డాక్టర్ అనిల్ 1 కోటి 50 లక్షల రూపాయలతో 14 వేల మందికి కరోనా కిట్లను పంపిణీ చేశామన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే 25 వేల మంది విద్యార్థులకు 1కోటి రూపాయల తన సొంత డబ్బులతో స్పోర్ట్స్ డ్రెస్సులు అందజేయడం జరిగిందన్నారు. మండల కేంద్రం సమీపంలోని లక్ష్మి నరసింహ స్వామి దేవాలయాన్ని 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని వెల్జాల్ గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించిన వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు విరాళంగా అందజేయడం జరిగిందన్నారు. ఫ్లోరైడ్







నిర్మూలనకు ప్రతి గ్రామపంచాయతిలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు 3వేల రూపాయలు అందించడం జరుగుతుందని జెడ్పిటిసి తెలిపారు. ఐదు సంవత్సరాల పదవీకాలంలో తనకు సహకరించిన అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఆయన అభినందనలు తెలియజేశారు. అనంతరం పాలకవర్గాన్ని అధికారులు, నాయకులు, సిబ్బంది, పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఐదు సంవత్సరాలు తమకు సహకరించిన మీడియా ప్రతినిధులను పూలమాలలు శాలువాలతో ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్, ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ రంగారెడ్డి, ఎంపీడీవో శ్రీకాంత్, స్పెషల్ ఆఫీసర్ సేరి కల్చర్ ఏడి ముత్యాలు, ఏఈ విద్యాసాగర్, ఎంపీటీసీలు సుధాకర్ రెడ్డి అంబాజీ పెంటమ్మ, హేమారాజు జోగు రమేష్ సోనీ రఘు మండల కో ఆప్షన్ ఇమ్రాన్, మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శులు, నాయకులు డేవిడ్, రేణురెడ్డి బాలకుమార్‌గౌడ్, రాజేందర్‌రెడ్డి, అజీజ్ రఘు, శేఖర్ యాదవ్ అశోక్ గౌడ్ హరి కిషన్ రెడ్డి పాపిరెడ్డి రాజు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 122వ వివేకానంద వర్ధంతి



బాలాపూర్ మేజర్ న్యూస్( జులై 04): స్వామి వివేకానంద 122వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో కార్పొరేషన్ జిల్లెల్లగూడ వివేకానంద క్రాస్ రోడ్ లో 122వ వర్ధంతి పురస్కరించుకొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బి ఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నేటి యువత స్వామి వివేకానంద సూక్తులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. నైతికత ఒక్క మాటలో చెప్పాలంటే స్వామి వివేకానంద దైవం లాంటివారని కొనియాడారు. ప్రతి ఒక్కరు మీరు బలంగా భావిస్తే మీరు బలంగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, రాష్ట్ర బంజారా సంఘం నాయకులు దీప్లాల్ చౌహాన్ మున్సిపల్ కార్పొరేటర్లు సిద్దాల లావణ్య బీరప్ప, సిద్దాల లార్డ్స్ బీరప్ప, సిద్దాల పద్మ అంజయ్య, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అబ్బనముని గోపి యాదవ్, నాయకులు శేఖర్ గౌడ్, మామిడి సుదర్శన్ రెడ్డి, జ్ఞానేశ్వర చారి, సత్యం, నరసింహ, భీమరాజు, బిక్షపతి చారి, పెండ్యాల నరసింహ, పిఈటి తిరుపతయ్య, ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రోశయ్య సేవలు చిరస్మరణీయం

## – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 04) : ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కొణిజేటి రోశయ్య సేవలు చిరస్మరణీయమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఉన్న రోశయ్య విగ్రహానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, తమిళనాడు గవర్నర్‌గా పని చేసిత ఆయన ప్రజల మన్ననలను పొందారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాబర్‌ఖాన్, రఘునాయక్, మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, తిరుపతి రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్త, ఆగీరు రవికుమార్ గుప్త, సరాపు రమేష్, కల్వ యాదగిరి, తాటి ప్రకాష్, చెరుకుపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటుకు దీటుగా విద్యార్థులకు నాణ్యమైన విద్య అంధించాలి

### – షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (జులై 04) : ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ హాస్టళ్లలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంధించాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోషల్ వేల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, కేజీబీవీ, మైనార్టీ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల ప్రధానోపాధ్యాయులతోపాటు ప్రత్యేక అధికారులతో సమీక్షాసమేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... తల్లిదండ్రులకు దూరంగా ఉండి హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అంధించడంతో పాటు మౌళిక వసతులు కల్పించాల్సిన భాద్యత తీసుకోవాలని ఆయన అన్నారు. రాబోయె రోజుల్లో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలలను కలిపి ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌ల సముదాయంగా ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా పాఠశాలల్లో నెలకొన్న పెండింగ్ సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# ప్రజాసేవ చేయడంలో .. ఆనందం మరొకటి లేదు

- నా భర్త సహకారంతో రాజకీయాల్లోకి వచ్చా - ఫార్మా కు వ్యతిరేకంగా.. ఫార్మా రైతులకు అండగా నిలిచా
- పాలకవర్గ లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలకు రుణపడి ఉంటా - మాజీ ఎంపీపీ కొప్పు సుకన్య భాష



యాచారం మేజర్ న్యూస్( జులై 04): 2019 స్థానిక ఎన్నికల్లో యాచారం ఎంపిటిసి జనరల్ లో బిజెపి పార్టీ అవకాశం కల్పించడం, యాచార గ్రామ ఓటర్లందరూ బార మెజార్టీతో గెలిపించి, యాచారం మండల్ ఎస్సీ మహిళా రిజర్వేషన్ ఉండటం వలన ఎంపీపీగా అవకాశం రావడం జీవితంలో గొప్ప ఆనందంగా ఉందని విలేకరులతో ఆమె గురువారం విలేకరులతో మాట్లాడారు . ప్రజాసేవ చేయడంలో ఆనందం మరొకటి లేదని చెప్పారు. నేను చిన్ననాటి నుండి నా చదువు యాచారం, హైదరాబాదులో కొనసాగింది. కానీ నా భర్త కొప్పు బాష , ఏబీవీపీ విద్యార్థి దశ నుండి విద్యార్థి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. ఆయన సహకారంతో బిజెపి పార్టీ సీటు ఇవ్వడం వలన ఎంపీటీసీగా గెలిచి, ఎంపీపీ అయ్యాను. యాచారం మండల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేశాను. కేంద్ర ప్రభుత్వము నుండి 4.50 కోట్లు అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నారు. కరోనాకాలంలో నా వంతు సహకారం అందించాను. అంగన్వాడి కేంద్రంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కోసం కృషి చేశాను. కృష్ణ వాటర్ అన్ని గ్రామాలకు అందించేలా కృషి చేశానని తెలిపారు. అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం మండల ప్రజలను ఫార్మా పేరుతోనే భూములు గుంజుకొని మాజీ ఎమ్మెల్యే చాలా ఇబ్బంది పెట్టారు. కానీ ఎంపీపీగా ఫార్మాసిటీ గ్రామాలకు రైతులకు అండగా నిలిచి, ఫార్మా కు వ్యతిరేకంగా పోరాడి కొంతమంది బిజెపి కార్యకర్తలను పోలీసులు కేసులు పెట్టి, జైలుకు పంపేయడం చాలా బాధ అనిపించిందని గుర్తు చేశారు.

నిరుపయోగంగా ఉన్న యాచారం బస్టాండ్ ప్రారంభించాము. ప్రయాణికులకు నీటి వసతి, మరుగుదొడ్లు ఏర్పాటు చేయడం జరిగింది. మిగతా అభివృద్ధి పనులను సమయం లేక అభివృద్ధి చేయలేకపోయాం. ఎంపిటీసీలు వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్, రాజేందర్ రెడ్డి, మస్కు భారతమ్మ, బాబు, తాండ్ర లక్ష్మమ్మ, కొర్ర జ్యోతి ఐదు సంవత్సరాలుగా నా వెన్నంటి ఉండి పరిపాలనలో అండగా ఉన్న ఎంపిటిసి లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. ఎంపీడీవో వినయ్ కుమార్, విజయలక్ష్మి, నరేందర్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయం అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు , ఈజీఎస్ అధికారులకు, సీనియర్ అసిస్టెంట్ జూనియర్ అసిస్టెంట్లకు ఇబ్బందికి ప్రతి ఒక్కరికి ధన్యవాదాల తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టాలి

- 111 పరిధిని ఆర్1 జోన్‌గా ప్రకటించాలి
- నాలుగులైన్ల రోడ్డును వెంటనే ప్రారంభించాలి
- బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం
- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలనపై దృష్టి పెట్టాలని, పార్టీ ఫిరాయింపులపై కాదని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. గురువారం చేవెళ్లలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... కేసీఆర్ నాయకత్వంలో చేవెళ్లలో బీఆర్ఎస్ పార్టీ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచామని ఎమ్మెల్యే పార్టీ మారడం నిరాశ కలిగించిందని తెలిపారు. పార్టీ బలహీనపడిందని అపోహం వీడాలని, ఊరూర గులాబి జెండా నమ్ముకున్న కార్యకర్తలు ఉన్నారని తెలిపారు. అవసరాలు, స్వార్థాల కోసం పార్టీలు మారుతున్నారని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉందని, జిల్లాలో పార్టీలు మరింత పటిష్ట పరుస్తామన్నారు. లీడర్లు పోయినంత మాత్రనా ఏమికాదని, ఓటర్లు పార్టీని నమ్ముకుని ఉన్నారన్నారు. ఇప్పుడు ఎన్నికలు జరిగిన కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 6నెలల్లో ఏమి అభివృద్ధి చేయాలేదని తెలిపారు. పార్టీ ఫిరాయింపులే పనిగా పెట్టుకుందని విమర్శించారు. వర్షాలు పడగానే హరితహారం, రైతుబంధు వంటి పథకాలు గత ప్రభుత్వంలో జరిగేవని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని, 24గంటలల్లో కేసీఆర్ 24సార్లు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. రాజ్యాంగంపై రాహుల్‌గాంధీకి గౌరవం ఉందా.... అని ప్రశ్నించారు. కేసీఆర్ హయంలో చేవెళ్ల ప్రాంతం ఎంతో అభివృద్ధి చెందిందని, మిగిలిన పనులను అధికార పార్టీలో చేరిన ఎమ్మెల్యే పనులు చేయించాలని సూచించారు. 111జీవో పరిధిని ఆర్1 జోన్‌గా ప్రకటించాలన్నారు. బ్రిడ్జీల నిర్మాణ పనులు, అప్పా జంక్షన్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు లైన్ల రోడ్డును వెంటనే ప్రారంభించాలన్నారు. రోడ్డు పనులను తొందరగా చేయకుంటే బీఆర్ఎస్ ఉద్యమ కార్యచరణ చేపట్టి పోరాటం చేస్తామని హెచ్చరించారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులకు అండగా ఉంటామని, ఎవరు ఆధైర్యపడోద్దని సూచించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేపై స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో షాబాద్ జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, చేవెళ్ల మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, రాష్ట్ర యువనాయకులు గంగిడి శ్రీరాంరెడ్డి,వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చటారి దశరథ్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్, మాజీ జడ్పీటీసీ అనంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ రవీందర్, మండల కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు మాధవ్‌గౌడ్, మంగలి యాదగిరి, విజయ్, వెంకటేశ్‌ముదిరాజ్, అబ్దుల్ గని, మహేందర్, నారాయణ, మాదవ్‌రెడ్డి, నక్క శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ సాయుధ పోరాట వీరుడు దొడ్డి కొమురయ్య

★ కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గడి సత్తయ్య



కందుకూరు, మేజర్‌న్యూస్( జూలై 4):తెలంగాణ సాయుధపోరాట వీరుడు తొలి అమరడు కురుమ కులంలో గొప్పపోరాట యోధుడని మండల కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో కురుమ సంఘం ఆద్వర్యంలో నిర్వహించిన డొడ్డి కొమురయ్య 78 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ.... భారతదేశం స్వాతంత్ర్య పోరాటం నడుస్తున్న సమయంలో,హైదరాబాద్ సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి కోసం సంస్థాన ప్రజలు వీరోచిత పోరాటం చేశారు.తెలంగాణ విమోచనోద్యమం పేరు వినగానే తెలంగాణ సాయుధ పోరాట వీరుడు,తొలి అమరుడు దొడ్డి కొమురయ్యకురుమ గుర్తుకు వస్తారని అన్నారు.ఆయన అడుగు జాడలలో నడవడానికి ప్రతి కురుమ కులస్తులు ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్గిడి ఐలయ్య, బండ అంజనేయులు, ఎంపీటీసీలు బక్క మల్లేష్,అచ్చున పద్మపాండు, మాజీ సర్పంచ్ గౌర ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ ఎకుల జీవిత మహేందర్, చైతన్య సమితి జిల్లా కార్యదర్శి ఎగ్గిడి జగదీష్, దొడ్డే నర్సింహ, బండ నర్సింహ, మోటే జంగయ్య, బద్క ఐలయ్య, గొరికెల బీరప్ప, దొడ్డె కృష్ణ, మోటే రమేష్, బద్క జంగయ్య, బండ రాజు, నరేష్ , పాముల రవి, ఐలయ్య కురుమ, లింగం, శ్రీను,కురుమ సంఘం సభ్యులు, ఎంపీఆర్‌పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంద నర్సింహ, మాజీ ఎంపీటీసీ కె.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నార్సింగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యానికి ప్రత్యేక చర్యలు

### మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : నార్సింగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 6 వ వార్డులో ఆమె అధికారులతో కలిసి పర్యటించారు. బీజేఆర్ కమ్యూనిటీ హాల్, స్మశానవాటిక, పారిశుద్ధ్య పనులు ఇతర పనులను పరిశీలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో అభివృద్ధితో పాటు పారిశుద్ధ్యానికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అన్ని సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలతో పాటు పారిశుద్ధ్యం, పార్కులు ఇతరత్రా సమస్యలపై దూరదృష్టితో ఆలోచిస్తున్నామన్నారు. అన్ని సమస్యలను దశలవారిగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నార్సింగి వార్డు కౌన్సిలర్ పత్తి శ్రీకాంత్‌రావు, టన్‌ప్లానింగ్ సూపర్ వైజర్ మణిహారిక, డీఈ నర్సింహ్మరాజు, మేనేజర్ యోగేష్, ఆర్ఐ అఖిల్‌కుమార్, వార్డు ఆఫీసర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్‌లో విద్యా సంస్థల బందు విజయవంతం





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 04) : శంషాబాద్ మండల కేంద్రంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఎస్‌యూఐ విద్యార్థి సంఘాల విద్యా సంస్థల బంధ్ విజయవంతంగా ముగిసింది. శంషాబాద్ వ్యాప్తంగా ప్రభూత్వ ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు పూర్తిగా బంద్‌ని పిటించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ప్రణయ్ మాట్లాడుతు... ఎన్‌టీఏ విద్యాశాఖ మంత్రి పూర్తిగా విఫలమైయారు. నీట్ అవకతవకలకు కేంద్ర బందువైన నేషనల్ సెట్టింగ్ ఏజెన్సీనీ పూర్తిగా రద్దు చేయాలి, దీనికి నైతిక భాధ్యత వహిస్తు కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామ చేయ్యాలని డిమాండ్ చేశారు. నీట్ విద్యార్థులకు కేంద్ర ప్రభూత్వం సత్వర న్యాయం చేసి వారి భవిష్యత్తుకు భరోరాసా ఇవ్వాలని ఈ సందర్బంగా డిమాండ్ చేశారు.

## చేవెళ్లలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః రాహుల్‌గాంధీ హిందువులకు మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. గురువారం రాహుల్‌గాంధీకి వ్యతిరేకంగా నినాదాలు చేసి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎప్పుడు హిందువులకు వ్యతిరేకంగానే ఉంటుందన్నారు. భారతదేశ సంస్కృతిని ప్రతిసారి హేళన చేస్తూ మాట్లాడడం కాంగ్రెస్‌కే చెల్లుతుందన్నారు. 99సీట్లు వచ్చినంత మాత్రన హిందువులపై వ్యతిరేకంగా మాట్లాడడం సిగ్గుచేటాన్నారు. హిందువులను హేళన చేసిన వాళ్లు దేశ గడ్డపై గెలిచిన దఖాలు లేవన్నారు. రాహుల్‌గాంధీ పార్లమెంట్ హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, అడేట్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వెంకట్‌రాంరెడ్డి, శర్వలింగం, మల్లారెడ్డి, బీజేవైఎం చేవెళ్ల అసెంబ్లీ కన్వీనర్ అల్లవాడ శ్రీనివాస్‌రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఇంద్రాసేనారెడ్డి, యువనాయకులు మల్గారి వైభావ్‌రెడ్డి, చాకలి శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, కృష్ణ తదితరులు ఉన్నారు.

## దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

### – బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 4) ః తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్‌రెడ్డి అన్నారు. దొండి కొమురయ్య 78వ వర్ధంతిని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని, వెట్టి చాకిరికి వ్యతిరేకంగా, విముక్తి కోసం దోపిడి పాలన అంతం కోసం, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం తెలంగాణ పీడిత బడుగు బలహీన వర్గాల నిజాం ప్రభుత్వంపై పోరాటం చేసినటువంటి దొడ్డి కొమురయ్యను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుని ఆయన ఆశయ సాధన కోసం కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వెంకట్‌రాంరెడ్డి, మాజీసర్పంచ్ సామ మాణిక్యరెడ్డి, నాయకులు వైభావ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నాణ్యత పాటించని బెంగళూరు అయ్యంగార్ బేకరీకి రూ.9 వేల జరిమానా



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో బేకరీలు, హోటళ్లు ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర అన్నారు. గురువారం కార్పోరేషన్ పరిధిలో కాళికానగర్ బెంగళూరు అయ్యంగార్ బేకరీని పరిశీలించారు. పరిశీలనలో వారు ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పరిశుభ్రత లేకుండా తయారు చేస్తున్న బేకరీ పదార్థాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో నిర్వాహకులకు రూ.9 వేల జరిమానాను అధికారులు విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇష్టానుసారంగా ఆహారాన్ని ప్రజలకు అందిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రజల ప్రాణాలతో ఆటలాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీశైలం, పెనాల్టీ టీం శ్రీనివాస్, ముదాస్సిర్ తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు స్వరాష్ట్రంలోనే ఉద్యోగాలు కేటాయించాలి

### కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరిన బిఆర్ఎస్ నాయకులు మఖ్బూల్ అహ్మద్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 04):తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి ప్రభుత్వ భూములను బడా బాబులకు కేటాయిస్తుందని బిఆర్ఎస్ నాయకుడు మఖ్బూల్ అహ్మద్ ఆరోపించారు.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేట్ కంపెనీలకు టీజిఐ సిసి ద్వారా స్థలాలు కేటాయించి చదువు కున్న యువకులకు స్వరాష్టం లోనే ఉద్యోగ అవకాశాలు కల్పించాగా,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడు నెలలు అవుతున్న యువకులకు ఎలాంటి ఉపాధి కల్పించడం లేదన్నారు,సంగా రెడ్డి జిల్లా పఠాన్ చెరువు మండలం ఐనోల్ గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం లోని ఓ బడా నేత బంధువుకు ఫార్మా కంపెనీకీ స్థలం కేటాయించ్చారని,బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుల్తాన్ పూర్ లో మెడికల్ డివైస్ పార్క్ కేటాయించగా. తుర్కాపల్లిలో జీనోమ్ వ్యాలి పార్క్, మహేశ్వరంలో ఫార్మాసిటి కీ స్థలాలు కేటాయించి, ఆయా పరిశ్రమల ఏర్పాటుకు స్థలాలు కేటాయించ్చారని కావున ప్రభుత్వం వెంటనే ఫార్మా కంపెనీకీ ఫార్మాసిటి లేదా మెడికల్ హబ్ లాంటి ప్రాంతాలలో స్థలం కేటాయించాలని కోరారు.

# డీఎంఈతో ఏఐటీయుసీ నేతల సమావేశం



హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : 2022లో టెండర్ పిలిచే సమయంలో టి ఎస్ ఎం ఎస్ ఐ డి సి వారు, అప్పటి డైరెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్మికుల జీతాల చెల్లింపు విషయంలో సరైన అవగాహన లేకుండా టెండర్ షెడ్యూల్లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని పొందుపరిచారు. అనంతరం ఆ జీవోను పక్కకు పెట్టి మరొక మారు సర్క్యులర్ విడుదల చేసి ఆ సర్క్యులర్ ప్రకారం జీతాలు చెల్లించాలని తెలియజేయడంతో గందరగోళం ఏర్పడి కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆ విషయంపై అనేక మార్లు వినతి పత్రాలు ఇచ్చిన పరిష్కారం కాకపోవటంతో ఇప్పటికీ కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నదని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఎం నరసింహ, తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (రెగ్యులర్) రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ రెడ్డిలు అన్నారు. ఈ మేరకు గురువారం వారు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ తో సమావేశమై, చర్చించి పరిష్కారం కొరకు వినతి పత్రం అందజేశా రు.టెండర్ లో ఎక్కువ డబ్బులు కార్మికుల జీతాలతోనే ముడిపడి ఉన్నందున జీతాల విషయంపై సరైన క్లారిటీ లేకుండా ఒకసారి జీవో నెంబర్ 60 ప్రకారం అని, మరొక మారు సర్క్యులర్ ప్రకారం అని ఇలా రెండు విధాలుగా ఉండటం వలన ఆ విషయాన్ని కాంట్రాక్టర్లు తమకు అనుకూలంగా మార్చుకొని కార్మికులకు అన్యాయం చేస్తున్నారని వారు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ విషయంపై బుధవారం జరిగిన ధర్నా విషయాన్నీ గుర్తించిన డిఎంఇ, యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి కార్మికుల జీతాల చెల్లింపు, పిఎఫ్ విషయాల పైన క్లారిటీ తీసుకున్నారనిన్ తెలిపారు తెలిపారు.

కార్మికులకు జీవో ప్రకారం జీతాలు చెల్లించేందుకు ఇప్పుడు ఇస్తున్నటువంటి రూ. 7500 నుంచి రూ.10 వేలకు పెంచాలని అప్పుడే కార్మికులకు న్యాయం జరుగుతుందని వారు చెప్పారు. చట్ట ప్రకారం కార్మికులకు రావలసినటువంటి పండగ , జాతీయ, ఆర్థిక సెలవులు అమలు చేయాలని వారు ఈ సందర్భంగా డిఎమ్ ఇ కు వివరించారు. దాదాపు 20వేల మంది ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్ట్ శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ కార్మికులు గా పనులు నిర్వహిస్తున్నారని వివరించారు. కాంట్రాక్టర్లకు ఇస్తున్నటువంటి బిల్లులలో అధిక శాతం కార్మికుల జీతాలతో ముడిపడి ఉన్నదని అన్నారు. తక్కువ శాతం మాత్రమే మెటీరియల్, ఇన్ఫ్రాస్ట్రక్చర్కు నిధులు అవసరమవుతున్నందున కార్మికుల జీతాలను సరి చేయడం ద్వారా ప్రభుత్వాసుపత్రిలో సక్రమంగా నడిచేందుకు అవకాశం ఉంటుందని వారు ఈ సందర్భంగా వివరించారు.డి ఎం ఈ వివరణ:-వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు దామోదర రాజనర్సింహ ఈ విషయంపై వివరమైన రిపోర్టు అడిగారని తెలిపారు. తొందరలోనే కార్మికుల, ఇతర సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు యూనియన్ ప్రతినిధులకు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కేశంపేట్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా టీ రాజారత్నం





కేశంపేట్ మేజర్ న్యూస్ ( జూలై 4): తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం రంగారెడ్డి జిల్లా లోని మండలాల ఎంపీపీ ల( అధ్యక్షుల) పదవీకాలం పూర్తి కావడంతో ప్రత్యేక అధికారి నియామక పత్రం ఉత్తర్వులను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలను జారీ చేయడంతో షాద్ నగర్ ఎ, డి, ఎ, టి. రాజారత్నం కేశంపేట్ మండల పరిషత్ ప్రత్యేక అధికారిగా గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్ గా పద్మజ రమణి బాధ్యతలు స్వీకరణ

### మండల అధికారులు ఆమెకు శాలువాతో సన్మానం



యాచారం మేజర్ న్యూస్ ( జులై 04): మండల పరిషత్ పాలకవర్గం పదవి కాలం ముగియడంతో రాష్ట్ర ప్రభుత్వం మండలాలకు స్పెషల్ ఆఫీసర్ ల, పరిపాలన సౌలభ్యం కోసం ప్రత్యేక అధికారులను నియమించింది. గురువారం ప్రభుత్వ ఆదేశాల మేరకు డిస్టిక్ వెల్ఫర్ ఆఫీసర్ పద్మజ రమణి, యాచారం మండల స్పెషల్ ఆఫీసర్ గా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం.. యాచారం ఎంపీడీవో నరేందర్ రెడ్డి, ఎంపీ ఓ శ్రీలత, సూపర్డెంట్ శైలజ, ప్రత్యేకంగా ఆహ్వానించి ఆమెకు శాల్వాతో సన్మానించి, స్వాగతం పలికారు.
ఆమె మాట్లాడుతూ.. యాచారం మండల అభివృద్ధి కోసం . మండల పరిషత్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో లింగయ్య, ఈసీ శివశంకర్, కార్యదర్శులు రవీందర్ రెడ్డి, వీరమల్ల అశోక్, వేణు, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ శంశిగుడా పరిధిలోని ఇంద్రహిల్స్, మహంకాళి నగర్ లోని సీసీ రోడ్ల కొరకు గతంలో యాభై లక్షల రూపాయల నిధులు మంజూరై ఇప్పుడు నిర్మాణ పనులు జరుగుతున్న సీసీ రోడ్లను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పరిశీలించారు. అదేవిధంగా శివాలయం వద్ద పైప్ లైన్స్ పగిలి రోడ్డు మీద నీరు పొంగుతుండడంతో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి కార్పొరేటర్ అక్కడ పరిస్థితులను సమీక్షించి వెంటనే భూగర్భ పైప్ లైన్ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, వెంకట్ నాయక్, షౌకత్ అలీ మున్నా, నాగేషగౌడ్, రవీందర్, రాజుగౌడ్, వాటర్ వర్క్స్ మేనేజర్ ఝాన్సీ, సూపర్వైజర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలి: ఏఐఎస్ఎఫ్





తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (జులై 04) : నీట్, నెట్ పరీక్షల ప్రశ్న పేపర్ల లీకేజీలను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో గురువారం దేశవ్యాప్త విద్యా సంస్థల బంద్ లో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల బంద్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పి.శివ కుమార్ మాట్లాడుతూ నీట్, నెట్ పరీక్ష పేపర్ల లికేజ్ వలన నష్టపోయి ఆందోళన చెందుతున్న విద్యార్థులకు, తల్లిదండ్రులకు పూర్తి స్థాయి భరోసా కల్పించడంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం విఫలమైందన్నారు. దేశవ్యాప్తంగా 24 లక్షల మంది రాసిన నీట్ పేపర్ లీకేజీ ఘటనకు కేంద్ర ప్రభుత్వామే బాధ్యత వహించాలని, పేపర్ లీకేజీ పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిచే సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. పేపర్ లీకేజీ వలన నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని, నేషనల్ టెస్ట్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) ను రద్దు చేయాలని, పేపర్ లీకేజీ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి దేవేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీకాంత్, మండల నాయకులు గండికోట శివ, వివేక్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయ పడిన స్నేహితునికి ఆర్థిక సహాయం





కేశంపేట్ మేజర్ న్యూస్ (జూన్4): రోడ్డు ప్రమాదంలో గాయపడిన స్నేహితునికి తోటి మిత్రులు అండగా నిలి చారు. వివరాల లోకి వెళితే కేశంపేట మండలం మంగళగూడ గ్రామానికి చెందిన శ్రీశైలం నెల రోజుల కింద రోడ్డు ప్రమాదం లో గాయపడ్డాడు. కాలుకు శస్త్ర చికిత్స చేయించు కుని విషయం తెలుసుకున్న ఇంటి వద్దే ఉంటున్నాడు. అయితే శ్రీశైలం పరిస్థితి ని తెలుసుకున్న తోటి 1994-1995 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు రూ. 15వేలు ఆర్థిక సహాయం గురువారం స్నేహితుని ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని సహాయం అందించారు. అలాగే కొత్తపేట గ్రామానికి చెందిన తమ స్నేహితురాలు నర్సమ్మ ఇంటి నిర్మాణానికి రూ. 30వేలు అందించారు. కార్యక్రమం లో అంజయ్య, ఎల్లనమోని శేఖర్ యాదవ్, రొళ్ల శ్రీనివాస్ గౌడ్, బాలరాజ్, నర్సింహా, సురేష్, పెంటజీ, కండక్టర్ బాలరాజ్ తదితరులు పాలుగోన్నారు.



కరీంనగర్ జిల్లా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం భార్య రూపాదేవి ఇటీవల అనారోగ్య సమస్యలతో మరణించింది. ఆల్విన్ కాలనీ డివిజిన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఎమ్మెల్యే సత్యం ని పరామర్శించారు. సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, గోపిచారి, షౌకత్ అలీ మున్నా, నరేందర్, పోశెట్టిగౌడ్, నాగేషగౌడ్, అనిల్, రవీందర్, రాజుగౌడ్ తదితరులు ఉన్నారు.



భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ ఉషాముళ్ళపూడి కామన్ వద్ద అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు